ANDHRA JYOTI VIJAYAWADA. Regd. No. H 543

ఉదయం ★★★ Telephone 4343

చందా రేట్లు

	ఏజెంటు ద్వారా	బోను ద్వారా
	రూ. పై	రూ
ఒక మాసానికి	3-75	6-00
మూడు మాసాలకు	11-25	15-00
ఆరు మాసాలకు	22-50	30-00
సంవత్సరానికి	45-00	60-00

వర్క్స్ లోకేషన్ మేనేజర్

ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334, విజయవాడ-2

ఆంధ్రజ్యోతి

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు 12539

ఆంధ్రజ్యోతి
పవిత్ర వార పత్రిక
★
మీ కుటుంబానికి ఉత్తమ కాలక్షేప సాధనం
వారం వారం తప్పక చదవండి
పేజీలు : 64 • వెల 40 పైసలు

సంపుటి 11 :: సంచిక 135 | విజయవాడ, నవంబరు 17, 1970 మంగళవారం | 6 పేజీలు :: 12 పైసలు

సిద్ధిపేట ఉపఎన్నికలో తెలంగాణా ప్రజాసమితి ఘనవిజయం

కొత్త కాంగ్రెసు అభ్యర్థిపై శ్రీ మదన్‌మోహన్ 20 వేల ఓటుకుపైగా మెజారిటీ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, నవంబరు 16— సిద్దిపేట నియోజకవర్గంనుంచి శాసనసభకు జరిగిన ఉప ఎన్నికలో తెలంగాణా ప్రజాసమితి అభ్యర్థి శ్రీ ఎ. మదన్ మోహన్ 20 252 ఓట్ల మెజారిటీతో ఘన విజయం సాధించారు.

ఈ ఉపఎన్నికలో శ్రీ మదన్ మోహన్‌కు 31,613, అధికార కాంగ్రెసు అభ్యర్థి శ్రీ పి. వి. రాజేశ్వరరావుకు 11 వేల 563 కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థి శ్రీ పి. గురవరెడ్డికి 7 వేల 891 ఓట్లు లభించాయి.

ఈ నియోజకవర్గంలో ఓటర్ల సంఖ్య 73 వేల 208 కాగా పోలయిన ఓటు 51,7 3. చెల్లని ఓట్లు 1584.

ప్రత్యేక తెలంగాణా రాష్ట్రంకోసం పోరాడుతున్న ప్రజాసమితి సిద్దిపేట శాసన సభ నియోజకవర్గం ఉప ఎన్నికలో కమ్యూనిస్టుపార్టి, అధికార కాంగ్రెసులకు బాడిన సమైక్యతా వాదులను ఓడించింది.

అధికార కాంగ్రెసు, కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థులకు వచ్చిన మొత్తం వోట్లకన్న శ్రీ మదన్ మోహన్‌కు 1384 వేలకు పైగా వచ్చాయి.

తెలంగాణా ప్రజా సమితికి అధికార కాంగ్రెసుకు ఎన్నికలలో పోటీపడడం ఇది రెండవసారి. తెలంగాణా గ్రామీణ ప్రాంతాలలో పోటీ పడ్డడం ఇది ప్రథమం

హైదరాబాద్‌లోని పైరతాబాద్ నియోజకవర్గంనుంచి కమ్యూనిస్టులు జరిగిన ఉప ఎన్నికలో 15 వేల ఓట్లకుపైగా మెజారిటీతో సమితి అభ్యర్థి శ్రీ బాగారం కృష్ణారావు ఎన్నికైనారు.

సిద్ధిపేట ఉప ఎన్నికలో పాల్గొన్నవారు ఘన విజయంతో, తమ ప్రత్యేక తెలంగాణా కావాలన్న కోర్కె గ్రామీణ ప్రాంతాలలో ప్రబలంగా వున్నదని ప్రజాసమితి విరూపించుకొన్నది

పైరతాబాద్ ఉపఎన్నికలో 57 శాతం ఓట్లు పడగా నేటి ఎన్నికలో 71 శాతం ఓట్లు పడినాయి.

ప్రత్యేకరాష్ట్రం కావాలన్న తమ లక్ష్యానికి ప్రజల సమర్థన వున్నదని విరూపించుకొనడానికి తెలంగాణా ప్రజాసమితి సిద్దిపేట ఉపఎన్నికను ప్రతిష్టాత్మకమైన సమస్యగా పరిగణించింది.

అధికార కాంగ్రెసుకు సిద్దిపేట ఉప ఎన్నికలో కలిగిన ఘోరపరాజయంతో, ఉద్యమాన్ని ప్రధాన మంత్రి కాదనకూలరని, ఈ సమస్యకు ముఖ్యమంత్రి వెంకటరావు కూడా ప్రధాని లెక్కచేయరని రాజకీయ పరిశీలకులు రాస్తున్నారు.

శ్రీ జె. రాజారామ్ వాక్యం

ప్రజాసమితి అభ్యర్థికి ఓటు చేసిన ఓటర్లకు అభినందిస్తూ సిద్దిపేట ఉప ఎన్నిక ఫలితం ప్రజాసమితి లక్ష్యం సక్రమమైనదనీ విరూపించినట్లు సమితి ఎదానకార్యదర్శి శ్రీ జె రాజారాం అన్నారు

ఉప ఎన్నికలో ప్రజలు ఇచ్చిన తీర్పు దృష్టిలో పెటుకొని అయినా ప్రత్యేక తెలంగాణా రాష్ట్రాన్ని ఏర్పాటు చేయడానికి కేంద్ర ప్రభుత్వం వెంటనే చర్యలు గైకొనాలని అన్నారు

లోకంతీరు

"పోస్టుకార్డు పన్నెండు పైసలు చేస్తే మీరంతా ఉత్తరాలు వ్రాయడం మానేస్తారేమో, అలా వీలు లేదని అందరికీ వ్రాస్తున్నా!"

మహారాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమ్మె

ఆరవరోజు కూడా కొనసాగింపు

బొంబాయి నవంబరు 16— మహారాష్ట్ర ప్రభుత్వ మూడవ, నాలవ తరగతి ఉద్యోగుల విరవధిక సమ్మె. పరిష్కారం కోసం కార్మిక నాయకులు, శ్రేణినష్ట లెక్కచేయక ప్రయత్నించి సస్పెటికి, ఆరవరోజు ఈ నేడు కూడా కొనసాగింది.

అంగీకారమైన సూత్రాన్ని కనుగొనే ప్రయత్నంలో రాష్ట్ర అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకులు శ్రీ కె. ఎన్. ఫుడెవ్ నేటి ఉపయం ముఖ్యమంత్రి శ్రీ వి పి. నాయక్‌ను కలుసుకున్నారు

సమ్మె పరిష్కారానికి ప్రయత్నించిన శివసేన నాయకుడు బాల్ ఠాకరే సమ్మె పరిష్కారం అవకాశం లేదని చెప్పారు. ఉత్తర బొంబాయిలో దాదరి వద్ద శివాజీ పార్కులో నేటి సాయంత్రం ఏర్పాటు చేసిన బహిరంగ సభను ఆయన రద్దు చేశారు.

ప్రభుత్వ ఆస్పత్రులలో సహ, పాల సప్లయి కేంద్రాలలోను సమ్మె వల్ల ఇబ్బంది కలిగింది. నగరంలోని పెక్కు ప్రాంతాలకు నేటి ఉపయం పాలు అందినట్టు వార్తలందాయి

పాలసప్లయి సరిగ్గా లేకపోవడం మరింత పెరుగుదల అయినట్టు ప్రభుత్వ అధికార ప్రకటనలో తెలియజేశారు

ప్రభుత్వ ఆస్పత్రులు సరిగ్గా ఉంటడంలో కళాశాలలు, పాఠశాలల విద్యార్థులు తోడ్పడాలి

రాష్ట్ర సచివాలయంలో అందరూ సమ్మెకు వాలుచున్నారు.

శ్రీ తిరుమలరావుకు తీవ్ర అస్వస్థత

న్యూఢిల్లీ నవంబరు 16— లోకసభ అంచనాల కమిటీ అధ్యక్షుడు శ్రీ ఎం. తిరుమలరావును తీవ్రమైన గుండెపోటు రావడం వల్ల గురుగ్రామ్ ఇక్కడ విర్లింగిలున అస్పత్రిలో చేర్చారు.

గుండెలో తీవ్రంగా నొప్పిగా ఉందని చెప్పడంతో ఆయనను అస్పత్రిలో చేర్చారు

హృద్రోగాల నిపుణుడు ఆర్. కె. కరోలి ఆయనకు వైద్యంచేస్తున్నారు.

డైలీ ఐసుమతి మూసివేత

కలకత్తా, నవంబరు 16 — 57 సం వత్సరాలనాడు స్థాపించిన "డైలీ ఐసుమతి" నేడు మూసివేశారు.

తూర్పు పాకిస్తాన్‌లోని ఘోరవిపత్తుకు ఇండియా పార్లమెంటు విచారం

తుపాను బాధితులకు ఉభయ సభల సభ్యుల ప్రగాఢ సానుభూతి

ప్రభుత్వం, ప్రజలు ఉదారంగా సహాయపడాలని శ్రీ రామసుభగ్‌సింగ్ సభ్యులు విజ్ఞప్తి

న్యూఢిల్లి నవంబరు 16—

తూర్పు పాకిస్తాన్‌లో సంభవించిన తుపాను, ఉప్పెన మూలంగా అపారమైన ప్రాణ, ధన నష్టం వాటిల్లినందుకు పార్లమెంటు ఉభయసభలు నేడు తీవ్ర విచారాన్ని, విస్మయాన్ని ప్రకటించాయి. బీభత్సానికి గురైన కుటుంబాలకు ప్రభుత్వము, భారత ప్రజలు ఉదారంగా సహాయపడాలని సభ్యులు విజ్ఞప్తి చేశారు.

ఉభయ సభల సభ్యులు తుపాను బాధితులకు తమ సంతాపాన్ని ప్రకటించారు.

పాకిస్తాన్ ప్రజలకు తమ సానుభూతిని అందజేయవలసిందిగా లోకసభ స్పీకరును సభ్యులు కోరారు.

ఇప్పటికి అందిన వివరం ప్రకారము ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి పరిస్థితి తెలిపారు. రాష్ట్రానికి కొద్ది రోజులలోగాని సమగ్ర వివరాలు అందవని అన్నారు. అయినప్పటికి తాను లాంఛనంగా అయిదు లక్షల రూపాయల సహాయం ప్రకటించానని, అయితే ఇంకా ఎక్కువ సహాయం భారతదేశం అందించాలన్న సమ్మతి మాధనతో తాను ఏకీభవిస్తున్నానని తమ అన్నారు.

ఈ మౌలికతకి సంబంధించి ప్రభుత్వం ఢిల్లీలో పాకిస్తాన్ హైకమిషనరును బుధవారి కన్నుకు అడిగి తెలుసుకుంటూనే వున్నదని తమ చెప్పారు.

రాజ్యసభ

పాకిస్తాన్ ప్రజలకు భారత ప్రజలు పూర్తి సహాయం సహకారాలను అందజేస్తారని రాజ్యసభలో శ్రీ కె కె షా ప్రకటించారు

సభాధ్యక్షుడు శ్రీ పి వెంకటప్పయ్య అభిప్రాయాలతో తాను కూడా ఏకీభవిస్తున్నట్టు ఉపాధ్యక్షులు శ్రీ వి డి త్రోయరాడి డ్యూరి లాయ్ మహావీరి (జనసంఘం) శ్రీ విరేన్ మజూందార్ (మార్క్సిస్టు) అన్నారు.

తూర్పు పాకిస్తాన్‌కు వైద్య బృందాన్ని పంపాలని శ్రీ అబ్దుల్ అలీ (అధికార కాంగ్రెసు) అన్నారు

శ్రీ రామసుభగ్‌సింగ్ విజ్ఞప్తి

ప్రతిపక్ష కాంగ్రెసు నాయకుడు శ్రీ రామ సుభగ్‌సింగ్ మాట్లాడుతూ, భారత ప్రభుత్వము, ప్రజలు తుపాను బాధితులకు ఉదారంగా ముందుకువచ్చి నిధులు అందజేయాలని విజ్ఞప్తి చేశారు.

మన విభేదాలు ఎన్నైనా, ఈ ఘోర పరిస్థితిలో మనం అంతా సమిష్టిగా మెలగవలసిన అవసరం వుందని కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ హిరేన్ ముఖర్జీ అన్నారు.

దేశ విభజన జరిగినప్పటికి ఈ ఉపఖండం ప్రజలంతా ఒకటేనని, ప్రభుత్వం ద్వారా సభ్యుల సానుభూతి సందేశాన్ని పాకిస్తాన్ ప్రజలకు అందజేయగలరని స్పీకరు శ్రీ ఖిల్నాని అన్నారు.

నిర్వన్ సందేశం

తూర్పు పాకిస్తాన్ తుపాను బాధిత ప్రాంతాలకు సహాయం ప్రకటిస్తూ ఆమెరికా ప్రెసిడెంట్ నిక్సన్, పాకిస్తాన్ అధ్యక్షుడు యాహ్యాఖాన్‌కు సానుభూతి సందేశం ఎంపం బారనివైట్ హౌస్ ప్రకటించింది.

(మిగతా 3 వ పేజీలో)

మృతుల సంఖ్య 41 వేలు

తూర్పు పాక్ అధికారుల ప్రకటన

కరాచీ, నవంబరు 16 — తూర్పు పాకిస్తాన్‌లో కలిగిన భారీ తుపాను బీభత్సంలో మరణించినవారి సంఖ్య 41 వేలు అని అధికారులు తెలిపినట్లు రేడియో పాకిస్తాన్ వేడు ప్రకటించింది.

గంగానది డెల్టాలోని బారిసాల్ ప్రాంతంలో 30 వేలమంది కనబడ్డం లేదనీ తెలిపినట్లు రేడియో చెప్పింది

దూర తీర దీవులలో గ్రామాలకు గ్రామాలు కొట్టుకుపోయినట్లు కూడా [illegible]

బరోడాలో పేలుడు మందుల ఫ్యాక్టరీ

1973 లో ఉత్పత్తి ప్రారంభించగలదట

బరోడా, నవంబరు 16— బరోడా సమీపంలో 30 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మింపబడిన ఎఫ్ఎ పేలుడు మందుల కర్మాగారం 1973 ద్వితీయార్థం మంచి ఉత్పత్తి ప్రారంభించగలదని భారత పెట్రోలియం, రసాయన పదార్థాల సంస్థ చైర్మన్ శ్రీ జయంత్ మెహతా నేడిక్కడి ప్రకటించారు.

ఈ కర్మాగారం స్థాపన వ్యయం అంచనాలని లూమస్ కంపెనికి చెందిన మాగ్నుసు సభ్యుల ప్రతినిధి వర్గంతో ఆయన చిన్న చర్చలు జరిపారు

పనాజీ

పనాజీ నవంబరు 16— శ్రీ బంబోర్కర్ కొత్తగా పదవి విశ్వాసాన్ని పొందినప్పటికి ఆయన మంత్రివర్గ విస్తరణను కేంద్రం అనుమతి ఇచ్చినంతలో జరిపేటికి, కొంతమంది రాజ్యాంగ నిపుణులు ఇచ్చిన సలహా కారణమని గోవా అధికార కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ పురుషోత్తం కాకోడ్కర్ విన్న ఇక్కడ చెప్పారు

"కూచ్ బీహార్ సరిహద్దు ఘటన స్థానికమైనది"

తూర్పు పాకిస్తాన్ రైఫిల్స్ చర్యపై పార్లమెంటు ఉభయ సభలలో మంత్రి ప్రకటన

న్యూఢిల్లి, నవంబరు 16—

కొండ జాతుల కుటుంబాలకు పునరావాసం కల్పించేందుకు వేసిన పాకలు రక్షిణ కేంద్రాలన్న పొరపాటు అవగాహనతోనే కూచ్ బీహార్ ప్రాంతంలోని మెఖ్లీగంజ్ అనే సరిహద్దు పట్టణం సమీపంలోకి తూర్పు పాకిస్తాన్ రైఫిల్స్ కేంద్రీకరించడం జరిగినదని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి శ్రీ కె.సి. పంత్ నేడు లోకసభలో చెప్పారు.

ఆనందు నాయకుడు శ్రీ బాడ్‌పాడు మరొక నలుగురు సభ్యులు కలిసి ప్రతిపాదించిన ఒక కాల్-అటెన్షన్ తీర్మానంపై మంత్రి ఒక ప్రకటనచేస్తూ ఈ విషయం చెప్పారు.

భారత సరిహద్దుల భద్రత విషయంలో ప్రభుత్వం జాగరూకతలోనే వున్నదని ఆయన తెలిపారు.

ప్రభుత్వానికి అందిన సమాచారం ప్రకారం, సరిహద్దులు పొడవునా ఉద్రిక్తత సృష్టించడం పాకిస్తాన్ ఎత్తులలో భాగమని తాను భావించడంలేదని శ్రీ పంత్ అన్నారు. ఇదొక ప్రత్యేక సమస్య అని ఆయన అన్నారు

సరిహద్దులో సైన్యాల కేంద్రీకరణను ఉపసంహరించాలని ఉభయ దేశాలు పరస్పర కనీసాంగీకారం నవంబరు 9 నాటి సమావేశంలో అంగీకరించారని ఆయన చెప్పారు. ఆ ప్రాంతంలో ఉద్రిక్తత తొలగింపును ఉపయులూ అంగీకరించారని అన్నారు.

రాజ్యసభలో ప్రస్తావన

ఇదే సమస్యను రాజ్యసభలో కూడా సభ్యులు ప్రస్తావించగా, ప్రధాన కేవలం స్థానిక స్వభావం కలదని, ఆ విషయమై పాకిస్తాన్ దగ్గర దాటి రావలేదన్నారు.

ఆందోళన పడవలసిన అవసరంలేదని హోంశాఖ సహాయ మంత్రి శ్రీ రామనివాస మిర్దా అన్నారు.

మెఖ్లీగంజ్ పట్టణాన్ని తూర్పు పాకిస్తాన్ రైఫిల్స్ ఆక్రమించడం చేశారన్న వార్త నిజం కాదని మంత్రి అన్నారు.

మనవైపు సరిహద్దులో వేసిన పాకలు కొందరు స్వీడిష్ మిషనరీలు ఏర్పాటు చేసినవా? అలా అయితే ఇండో-పాకిస్తాన్ సరిహద్దు సమీపంలో విదేశ పౌరులు అనుమతిందడంలో ప్రభుత్వం విధానం ఏమిటని స్వతంత్ర పార్టీ సభ్యుడు శ్రీ ఎం. కె. మెహతా అడిగారు.

దానికి మంత్రి శ్రీ మిర్దా సమాధానమిస్తూ, ఆ ప్రాంతంలో కొంతకాలం క్రితం ప్రజల పునరావాసానికై స్వీడిష్ మిషనరీ సంస్థ కృషి చేస్తున్న మాట నిజమేనని అంగీకరించారు. అయితే గ్రాండీ రూల్సును ఉల్లంఘించి వచ్చిన లెంగర్ ప్రభుత్వం సర్వేక్షణలో ఈ పాకలు వెలిశాయని ఆయన అన్నారు.

ఈ పాకలను పాకిస్తాన్ సైన్యాలు కూల్చివేశాయన్న వాదనను మంత్రి విరాకరించారు. ఈ పాకలు పూర్తిగా భారత సరిహద్దులోనే వున్నాయన్నారు. సరిహద్దును పాకిస్తాన్ దగ్గర దాటి రావలేదన్నారు.

సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి నియామక విధానం

ప్రభుత్వం స్పష్టీకరించాలని లోకసభలో అచార్య రంగా విజ్ఞప్తి

న్యూఢిల్లి నవంబరు 16— సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి హోదాయుతులైన పదవీకాలం ముగిసిన పెంటనే న్యాయమూర్తులందరికంటే ఎక్కువ సీనియారిటీగల వారిని నియమించే ప్రస్తుత విధానాన్ని కొనసాగించే సమస్యపై ప్రభుత్వం నిర్దుష్టమైన ప్రకటన చేయాలని లోకసభలో స్వతంత్ర పార్టీ నాయకులు ప్రొఫెసర్ రంగా నేడు కోరారు.

ప్రస్తుత ప్రధాన న్యాయమూర్తి తదుపరి ఎవరు రాగలరని ప్రకటన సభ్యులు వేసిన ప్రశ్నలకు వ్యక్తిగతమైన సమాధానం రాలేదని ఆయన ఆక్షేపించారు.

ఇప్పుడు ప్రధాన న్యాయమూర్తిగా వున్న శ్రీహిదాయతుల్లా తదుపరి ఎవరిని నియమించే విధి ఎన్నిక నియమించే విధానమేమిటో త్వరలో ప్రకటన చేయవలసిందని ప్రభుత్వాన్ని రంగా ప్రభుత్వాన్ని కోరారు.

కోయంబత్తూరు జిల్లాలోని దారాపురం వద్ద మూడువేల ఎకరాల అటవీ భూములను త్వరలోనే భూమిలేని కూలీలకు పంచి పెట్టనున్నట్టు తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ ఎం. కరుణానిధి ప్రకటించారు.

ప్రజాస్వామ్యం, సెక్యులరిజం విచ్ఛిత్తికి ప్రధాని చర్యలు

గట్టిగా ఎదుర్కొనాలని పాత కాంగ్రెసు నాయకులు శ్రీ నిజలింగప్ప, శ్రీ మిశ్రా విజ్ఞప్తి

కల్లకిరి (మైసూరు), నవంబరు 16—

ప్రజాస్వామ్యం, సోషలిజం, సెక్యులరిజంలకు ప్రధాని శ్రీమతి గాంధి నుంచి ఎదురైన ప్రమాదాన్ని ఎదుర్కొనడానికి తీవ్ర పోరాటాన్ని సాగించవలసిందని ప్రతిపక్షం కాంగ్రెసుకు చెందిన ఇద్దరు అగ్ర నాయకులు నిన్న ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ప్రజాస్వామ్యం, సోషలిజం, సెక్యులరిజంలను నిర్మూలం చేయడానికి శ్రీమతి గాంధి తన పిలుపునిచ్చి దేశాన్ని అపాయ కమ్యూనిజం వైపుకు తీసుకెడుతున్నారని ప్రతిపక్ష కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఎన్. నిజలింగప్ప రాజ్యసభలో ప్రతిపక్ష నాయకుడు శ్రీ ఎస్ ఎన్. మిశ్రా ఆరోపించారు. చిత్రదుర్గ జిల్లా కాంగ్రెసు కమిటి ఏర్పాటు చేసిన సభకు మహాసభలో ప్రసంగిస్తూ వారు ఈ విషయం చెప్పారు

ఇక్కడ లాల్‌బహదూర్ శాస్త్రి మంటపంలో జరిగిన ఆ మహాసభకు శ్రీ నిజలింగప్ప ప్రారంభోత్సవం చేశారు. ప్రస్తుతం దేశం కూడలిస్థలంపద్ద ఉంది. ప్రజాస్వామ్యం, లౌకికత్వం ఏది కావాలో నిర్ణయించుకోవలసినది ప్రజలని ఆయన చెప్పారు

కేరళలో ఇటీవల జరిగిన మధ్యంతరం ఎన్నికలలో తమ పార్టీ కాంగ్రెసు సూత్రాలకు అనుగుణంగా పోటీచేయగా, "అధికారంలో కి రావడానికిగాను కమ్యూనిస్టులతోను మతతత్వ వాదులతోను మా ఇందిరా కాంగ్రెసు పొత్తు పెటుకుంది"ని ఆయన చెప్పారు తమ పార్టీ అధికారదాహంతో లేదని ప్రజాస్వామిక వర్గాల ద్వారా దేశ సౌభ్యంకోసం కృషి చేయడమే తమ ప్రాథమిక లక్ష్యమని శ్రీ నిజలింగప్ప చెప్పారు.

దేశంలో విరంకుశ పరిపాలన తీసుకురావడానికి వీలుగా రాష్ట్ర ప్రభుత్వాలలో అస్థిరత నెలకొనేలా శ్రీమతి గాంధి సృష్టిస్తున్నారని ఆయన ఆరోపించారు.

కమ్యూనిస్టులతో పొత్తు పెట్టుకోవడం వల్లనే పశ్చిమ బెంగాల్‌లో త్రివేదీలను ప్రధాని అణచలేకపోతున్నారని ఆయన అన్నారు ఆ రాష్ట్రంలో పారిశ్రామిక అశాంతి ఏర్పడడంవల్ల అయిదు అంతస్తులకి పైగా కార్మికులు నిరుద్యోగులైనారని శ్రీ నిజలింగప్ప చెప్పారు.

మైసూరు రాష్ట్రానికి "కర్నాటక" అని నామకరణం చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ ఆ పనిలో ఒక తీర్మానాన్ని ఆమోదించారు మహాసభకు హాజరైన పశ్చిమ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వీరేంద్రపాటిల్, రాష్ట్ర కాంగ్రెసు కమిటీ అధ్యక్షుడు డాక్టర్ నాగప్ప అల్వా కూడా ఇచ్చారు.

మైసూరు-మహారాష్ట్ర సరిహద్దు వివాదం సమయంలోను, కావేరీ నదీజలాల వివాదం సమయంలోను రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న వైఖరిని ఖండిస్తూ మహాసభలో మరొక తీర్మానంచేశారు.

శ్రీ వాగన్న అల్వా అధ్యక్షత వహించిన ఆ మహాసభకు సుమారు రెండు వేలమంది ప్రతినిధులు హాజరయారు.



పెద్ద కర్మ

మా తండ్రిగారైన
సుందర కోటయ్యగారు
(మాజీ కౌన్సిలరు)
10-11-70 వ తేదీ
సాయంకాలం 7-30 గంటలకు స్వర్గస్థులైరి. పెద్దకర్మ
14-11-70 వ తేదీ మంగళవారం ఉదయం జరుపబడును.

అయితానగరి 12-11-70 | ఇట్లు రాపర వెంకట నరసింహారావు

పనామా సిగరెట్లు

ఒక పనామా సిగరెట్టును వెలిగించండి
మొదటి పీల్పులోనే ఏరి కోరిన వర్జినియా పొగాకుయొక్క మెచ్చదగిన కమ్మదనమును పొందెదరు. ఒకటి తర్వాత ఒకటి పీల్చి చివరిదాకా ఆనందించెదరు.

చిట్ట చివరి వరకూ మంచిది!

గోల్డెన్ టొబాకో కంపెనీ ప్రైవేటు లిమిటెడ్, బొంబాయి-56.
భారతదేశమందు ఇట్టి పరిశ్రమల్లో పెద్ద స్వదేశీయ అత్యంత ప్రియమైన పైపు

GT (P)—674 Tel Greeks Ad/Ltd.

1970 నవంబర్ 17 మంగళవారం
శ్రీ సాధారణనామసంవత్సర కార్తీక బ॥ పంచమి
తిథి: ఉ॥ 10-06 అర్ధ॥ వ॥ 12-05
వర్జ్యం రా॥ 12-51 నుంది 2-33 వరకు

1970 నవంబర్ 18 బుధవారం
శ్రీ సాధారణనామసంవత్సర కార్తీక బ॥ పంచమి
తిథి: ఉ॥ 11-13 పునర్వసు: వ॥ 1-47
వర్జ్యం రా॥ 10-35 నుంది 12-21 వరకు

ఆంధ్రజ్యోతి

"తమసోమా జ్యోతిర్గమయ"

హెచ్చరిక

హిందూ మహా సముద్రం అగ్రరాజ్యాల రాజకీయ చదరంగంలో పావు కాను న్నదా?

హిందూ మహా సముద్రంలో తమ తమ నౌకాబలాలను పటిష్ఠం చేసుకొనడానికి బ్రిటన్, రిష్యా, అమెరికాలు తాజాగా చేస్తున్న ప్రయత్నాలను చూస్తే, ఈ అనుమానం కలగడం సహజం

తన నౌకాబలాన్ని త్వరలోనే హిందూ మహా సముద్రం ప్రాంతం నుంచి పూర్తిగా ఉపసంహరించుకుంటున్నట్టు కొంత కాలం క్రితం బ్రిటన్ ప్రకటించింది హిందూమహా సముద్ర ప్రాంతాన్ని బ్రిటన్ ఖాళీచేస్తే ఏర్పడే "శూన్యత" తిరిగి ఏ విధంగా పూరించబడుతుం దని అప్పటినుంచి ఊహాగానాలు జరుగుతూనే వున్నాయి ఈ స్థానాన్ని ఆక్రమించడానికి రష్యా ప్రయత్నిస్తున్నట్టు ఇటీవల తరచుగా వార్తలు వస్తున్నాయి.

ఈ స్థానాన్ని రష్యా ఆక్రమిస్తే, యుద్ధ తంత్రరీత్యా హిందూ మహా సముద్ర ప్రాంతంలో తమ పరిస్థితి దురాలం కాగలదన్న భయాందోళనలు ఇటీవల బ్రిటన్, అమెరికా తమ హృదయాలను తీవ్రంగా పీడిస్తున్నట్టు కానవస్తున్నది. అందువల్లనే, హిందూ మహాసముద్రంలోని డైగోగార్షియా దీవిని తమకు బలీయమైన నౌకా స్థావరంగా రూపొందించాలని బ్రిటన్, అమెరికాలు ఆలోచిస్తున్నట్టు నిన్న లండన్ నుంచి ఒక వార్త వచ్చింది ఈ దీవిని సమర్థమైన నౌకా సావరంగా నిర్మించాలన్న పథకం 1962 లోనే రూపొందినా, దాన్ని అప్పట్లో విరమించుకొనడం జరిగింది ఇప్పుడు ఈ పథకాన్ని తిరిగి మలుచుకొని పాలనే నిర్ణయానికి బ్రిటన్, అమెరికాలు రావడానికి, హిందూ మహా సముద్ర ప్రాంతంలో తన ప్రాబల్యాన్ని పెంపొందించుకొనడానికి సోవియెట్ రష్యా ఇటీవల తీవ్రంగా ప్రయత్నిస్తూ వుండడమే కారణమని ఈ వార్తలు సూచిస్తున్నాయి

నిన్ననే "గార్డియన్" పత్రికలో ఒక పాకిస్తానీ రాజకీయ పరిశీలకుడు వ్రాసిన వ్యాసాన్ని పరిశీలి నే, బ్రిటన్, అమెరికాల భయాందోళనలు నిర్హేతుకమైనవి కావని స్పష్టపడుతుంది. హిందూ మహా సముద్రంలో రష్యా తన నౌకాబలాన్ని పెంచుకుంటున్నదని, అక్కడ తన నౌకలకు "సర్వీసింగ్ కేంద్రం"గా ఉపయోగించుకొనడానికి కరాచీకి పశ్చిమంగా వున్న గవాదర్ అనేచోట నౌకా స్థావరాన్ని నిర్మించడానికి సోవియెట్ రష్యా పాకిస్తాన్‌తో రహస్య ఒప్పందం చేసుకున్నదని ఈ పరిశీలకుడు వెల్లడిస్తున్నాడు

ఇంతేకాక ఆఫ్ఘనిస్తాన్ గుండా బెలూచిస్తాన్ రాజధాని క్వెట్టా వరకు రష్యా భూమార్గాన్ని కూడా నిర్మించిందని, దీన్ని గవాదర్ వరకు విస్తరించితే, అప్పుడు హిందూ మహా సముద్రం వరకు రష్యాకు భూమార్గం కూడా ఏర్పడి, "పీటర్ ది గ్రేట్" నాటినుంచి రష్యన్ పాలకులు కంటున్న కలలు ఫలించగలవని కూడా ఈ పరిశీలకుడు వ్రాస్తున్నాడు.

ఇటీవల ఆకస్మికంగా పాకిస్తాన్‌పట రష్యాకు కలిగిన అవ్యాజానురాగానికి కారణాలు ఏమైనా వుంటాయని మనం అనేకరకాలుగా తర్కించుకొనడం జరుగుతున్నది తన సైనిక తంత్రరీత్యా పాకిస్తాన్‌తో ప్రయోజనాలు కలవు కనుకనే దాన్ని బుజ్జగించడానికి, తన బుటలో వేసుకొనడానికి ఆయుధ, తదితర సహాయం ద్వారా రష్యా ప్రయత్నిస్తున్నదని ఇప్పుడు అనుకోవలసివస్తున్నది. కాగా, పాకిస్తాన్ రష్యా రాజకీయ చదరంగంలో పాచికకాదనిపైనా అది ఈ రెండు దేశాల ఎరగ పడరాదని అమెరికా కాపత్రయపడుతూ మూడు దేశాలు కూడా దానికి పరోక్షంగా ఆయుధ సహాయం చేస్తున్నాయి

ఇది అత్యంత విచిత్రమైన — విపరీతమైన — ప్రమాదకరమైన పరిస్థితి. హిందూ మహాసముద్ర ప్రాంతంలో అగ్రరాజ్యాలు అదే రాజకీయ చదరంగంలో పాకిస్తాన్ పాచిక కావడం భారత ఉపఖండం భద్రతకే—భవిష్యత్తుకే—ముప్పు. ఇండియా పై ఆగ్రహంతోనో, లేక అగ్రరాజ్యాల దయా దక్షిణ్యాలతో తాను ఒక్కసారిగా బలీయమైన సైనిక రాజ్యం కావచ్చునన్న దురాశతోనో పాకిస్తాన్ వాటికి నౌకాస్థావరాలను భూమార్గాలను ఇస్తే, తుదకు దీని దుష్ఫలితాలు పాకిస్తాన్‌కు మాత్రమే పరిమితం కావు. ఈ విషయాన్ని ఇండియా ప్రభుత్వం, ప్రజలు—పాకిస్తాన్ ప్రజలు కూడా—ఒక కంట కనిపెట్టి వుండడం అవసరం.

చందమండలం మీద లూనా-17 దిగే పథకం

సరికొత్తది కాగలదని జర్మన్ నిపుణుని జోస్యం

బోచుమ్, నవంబర్ 16— సోవియెట్ యూనియన్ ప్రయోగించిన లూనా-16 రోదసీ నౌక చంద్రమండలం మీద దిగే పథకం సరికొత్తది కాగలదని అది లూనా-15, లూనా-16 రోదసీ నౌకలు ప్రవేశించిన ప్రదేశాలకు పూర్తి భిన్నమైనదిగా వుండగలదని విన్న ఇక్కడి బోచుమ్ పరిశోధనాలయం డైరెక్టర్ శ్రీ హెయిన్ కామిన్‌స్కీ చెప్పాడు.

ఈ కొత్త లూనా నౌకనుంచి అందుతున్న రేడియో సంకేతాలు చాల స్పష్టంగా వున్నాయని అంటే ఈ రోదసీనౌకలో అమర్చిన అన్ని శాస్త్రీయ పరికరాలు సక్రమంగా పని చేస్తున్నట్టుగా కాని తప్పని వుంటుందని ఆయన తెలిపాడు.

రాష్ట్ర ప్రభుత్వం ఆదాయ వ్యయాలు

రిజర్వు బ్యాంకి పరిశీలనలో వెల్లడైన విశేషాలు

హైదరాబాద్, నవంబర్ 16—దేశంలో 1970-71 సంవత్సరంలో మిగులు బడ్జెటు ప్రవేశపెట్టిన ఆంధ్రప్రదేశ్ ఒక్కటే మిగిలిన రాష్ట్రాలన్నీ 60 లక్షల నుంచి 37.5 కోట్ల రూపాయల వరకు తరుగు బడ్జెట్లను ప్రవేశపెట్టాయి

ఈ సంవత్సరం లోటుబడులు రిజర్వు బ్యాంకు బోర్డుమీదనున్నవి అన్నదికంటే ఎక్కువ కావడం, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి పటిష్టంగా వుండడం, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి పటిష్టంగా వుండడం వంటి వివరాలు తెలియవచ్చాయి.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి పన్నుల ద్వారా వచ్చిన 124.67 కోట్ల రూపాయల మొత్తం ఆదాయం, మహారాష్ట్ర అమ్మకం పన్ను ద్వారా వచ్చిన ఆదాయంకంటే తక్కువ. మహారాష్ట్రకు అమ్మకం పన్ను ద్వారా 133.80 కోట్ల రూపాయల ఆదాయం వస్తుంది కాని భూమిశిస్తుద్వారా వచ్చే ఆదాయం మినహా అన్ని రాష్ట్రాలకంటే ఆంధ్రప్రదేశ్‌లో ఎక్కువ.

దేశం మొత్తం మీద భూమి శిస్తు ద్వారా వచ్చే ఆదాయంలో దాదాపు అయిదింట ఒకవంతు ఆంధ్రప్రదేశ్‌లనే వస్తుంది. భూమి శిస్తుద్వారా ఆంధ్రప్రదేశ్‌కు 21.21 కోట్ల రూపాయల ఆదాయం వస్తుంది. భారీ వాహనాల పన్నుల ద్వారా ఎక్కువ ఆదాయం వచ్చే రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్ రెండవది. తమిళనాడుకు ప్రథమ స్థానం అయితే, రాష్ట్ర ఎక్సైజ్ సుంకం ద్వారా ఆదాయం ఎక్కువ వచ్చే వాటిలో ఆంధ్రప్రదేశ్ మొదటిది. ఆంధ్రప్రదేశ్‌లో 31.82 కోట్ల రూపాయల ఆదాయం వస్తుందని అంచనా వేశారు ఆ తరువాత ఉత్తరప్రదేశ్, పంజాబ్ రాష్ట్రాలు వస్తాయి

పన్నుల విషయంలో ఆంధ్రప్రదేశ్ అయిదవ స్థానంలో వుంది. ఆంధ్రప్రదేశ్‌కు వచ్చే మొత్తం ఆదాయంలో 50 శాతానికి పైగా పన్నుల రూపంలో వస్తుంది. దేశం మొత్తంగా పన్నుల ద్వారా వచ్చే సగటు ఆదాయం మొత్తం ఆదాయంలో ఎదకొండు శాతం మాత్రమే.

అభివృద్ధి కార్యక్రమాలకు ఒకేఅంశం ఖర్చుపెట్టే శాతం (స్థానిక సంస్థలకిచ్చే గ్రాంట్లు మినహా) ఆంధ్రప్రదేశ్‌లో చాలా తక్కువ కాని, మొత్తం అభివృద్ధి కార్యక్రమాలకు చేసే వ్యయం తీరులో ఆంధ్రప్రదేశ్ పద్నాలుగవ స్థానంలో ఉంది. అభివృద్ధి పథకాలకు సాధారణంకంటే ఇది తక్కువ కాని, వైద్యం, ఆరోగ్యం శాఖలకు చేసే వ్యయంలో మాత్రం దేశంలో మూడవ స్థానంలో ఉంది.

ఇరిగేషన్ విషయంలో బాగానే ఉన్నప్పటికీ, రోడ్లు విషయానికి, మంచినీటి సౌకర్యాలకు చేసే వ్యయం విషయంలో అతి తక్కువ స్థానంలో ఉంది. మొత్తంమీద అభివృద్ధి కార్యక్రమాలకు ఆంధ్రప్రదేశ్‌లో చేసే వ్యయం చాలా తక్కువ

కాని అభివృద్ధేతర కార్యక్రమాలకు చేసే వ్యయం శాతం మాత్రం ఆంధ్రప్రదేశ్‌లో చాలా ఎక్కువ.

విశ్వమానవ సౌభ్రాత్ర సందేశాన్ని ప్రబోధించిన
గురునానక్ జీవితంలోని కొన్ని ముఖ్య ఘటాలు

[ప్రస్తుతం దేశంలో గురునానక్ జయంత్యుత్సవాలు జరుగుతున్న సందర్భంగా ఆయన జీవిత విశేషాలను సంగ్రహంగా వివరించే ఈ వ్యాసాన్ని ప్రచురిస్తున్నాము —ఎడిటర్]



సిక్కు మతమును స్థాపించి, హిందూ ముస్లిముల సఖ్యతకు పాటుపడి సమతాన్ని పాదించి, "దేవుడొక్కడే మానవులందరు ఒకే రక్తాన్ని పంచుకొని పుట్టినవాడు" అన్న ప్రసిద్ధి వచనాలను బలపరిచిన గురునానక్ 501 వ జయంతి ఉత్సవాలను దేశమంతటా శ్రద్ధతోక హిందువులు కూడా జరుపుకుంటున్నారు. తన అఖండ కృషివల్ల హిందూ ముస్లిముల సఖ్యతకు పాటుపడి సమతాన్ని పాదించిన ఆయనను హిందువులు "గురువు"గాను, ముస్లిములు "పీర్"గాను ఎరిగిఉంటి కొనియాడుతున్నారు.

నానక్ జన్మస్థలం "తల్వండి". ప్రస్తుతం ఈ గ్రామం వేరు "నానకానా". పశ్చిమ పాకిస్తాన్‌లో షేఖూపా జిల్లాలో ఈ గ్రామం వుంది జనవరి జనకుడైన మెహతా కలరాయ్. మాతా త్రిపాలికు ఆయన 1469లో జన్మించాడు. తల్లిదండ్రులు చిరువుడు ఆ గ్రామంలో గౌరవ కులంలోనివారు, తెలివిగలవారని వాసికెక్కారు. నానక్ జన్మించిన కొద్ది రోజులకే ఒక జ్యోతిష్కుడు ఆ బాలుని చూచి, "ఇతడు కీర్తి వంతుడు కాగలడు ఇతని కీర్తి దేశం నలుమూలల వ్యాపించగలదు" దని తనకు కాబోయే చెప్పాడట

చిరుత పాయంలోనే తత్వచింతన

నానక్ చిన్నతనంనుంచి తల్లిదండ్రులకు ఒక పెద్ద సమస్యగా తయారయ్యాడు. ఎందువల్లనంటే చిన్నప్పుడు మత సంబంధమైన ఏదో ఒక గ్రంథం ఏకాంతంగా కూర్చొని చదువుకొనేవాడు దైవసంబంధ విషయాలపట్ల ఆసక్తి చూపుతూ ఏదో చింతనలో మునిగి కుమారుని చూచి తల్లిదండ్రులు వ్యాకులం చెందేవారట. పుత్రుని ప్రవర్తన ఏ చెడు మార్గానికి దారి తీస్తుందో అనికూడా భయపడేవారట కుమారుని దారిలోకి తీసుకువచ్చేవారికి వారు సుల్తాన్‌పూర్‌లో వున్న దగ్గరి బంధువుల ఇంటికి అతనిని పంపారు.

ప్రదేశం మార్చువల్ల అతనిలో మార్పు వస్తుందని వారి అభిప్రాయం వారు భావించినట్లే బంధువుల ఆలనాపాలనలో కొత్త మార్పును పొంది, పెరిగి పెద్దవాడైన నానక్‌కు 19 వ యేట వివాహం జరిగింది నానక్ దంపతులకు ఇద్దరు పుత్రులు కలిగారు.

ఉన్నట్టుండి ఒకనాడు తన ఆత్మ తనను ఆదేశించినట్టు అనిపించింది నానక్ సర్వస్వాన్ని విడిచి ఎవరికీ చెప్పకుండా అడవులకు వెళ్ళిపోయాడు. అడవిలో కొన్నాళ్ళు తదేక తపస్సులో గడిపాడు ధ్యానోపయోగమైన అర్థాన్ని తన సహగ్రామానికి మరలి వచ్చాడు తాను చూసిన ప్రతి విషయంలోను మార్పు కనిపించింది. మతకలహాలు నశించి వ్యామోహం, స్వార్థం బాగా అణుముకొన్న ప్రజలే ఎటు చూసినా కానవచ్చారు.

సిక్కు మత స్థాపన

అట్టి కడుపిత వాతావరణం తీవ్రం కాకుండ దన్న దృక్పథంతో హిందూ-ముస్లిముల సఖ్యతకు, సౌభ్రాతృత్వానికి పూనుకొన్నాడు. "ఏ మతం ఇతర మతంతో వివాదపడక యుద్ధ విషాన కలిగివుండక, ప్రేమ, సోదరభావం దయ గాంభీర్యం కలిగి వుండవలె నని సిద్ధాంతంతో సిక్కు మతాన్ని స్థాపించి దాని ప్రచారానికై కాశ్మీరమంచి కన్యాకుమారివరకు కాశీ బర్మా అరేబియా, టర్కీ-వంటిదేశాలను సందర్శించాడు. అమూల్య సందేశాలతో కూడిన తన మనంలో పెక్కుమందిని అనుచరులుగా చేర్చించాడు ఆయన బోధనలు 'ఆది గ్రంథం' లో పొందుపరచబడి వున్నవి.

తన జీవిత లక్ష్యాలైన హిందూ-ముస్లిముల సఖ్యత, పరోపకారం, కుల మానవుల శాంతి సుఖాలకు ఆయన తన జీవితాన్ని అంకితం చేశాడు.

ఇలా సిక్కు మతాన్ని దేశంలో వ్యాపింపజేసి గురునానక్ అఖండ కీర్తి నార్జించి 1538 లో దివంగతుడైనాడు. ఏ పద్ధతిని అంత్యక్రియలు చేయాలని హిందూ-ముస్లిములు తగవులాడుకుంటుండగా, ఆయన దేహం అదృశ్యమైనదట. మృతదేహానికి కన్నబడివున్న వస్త్రాన్ని హిందూ-మహమ్మదీయులు ఇరువురు చెరిసగం పంచుకొని హిందువులు వారి పద్ధతిలో దహనక్రియలు మహమ్మదీయులు వారి పద్ధతి ప్రకారం భూ స్థాపనం చేశారు.

—బి. ఎ. నారాయణ

ఉక్కు ఉత్పత్తిలో ప్రయివేట్ రంగానికి అనుమతి

రాజ్యసభలో మంత్రి శ్రీ భగత్ ఖండన

న్యూఢిల్లీ, నవంబరు 16— పారిశ్రామిక విధాన తీర్మానాన్ని అతిక్రమించి ఉక్కు ఉత్పత్తి విషయంలో ప్రభుత్వం ప్రయివేట్ రంగాన్ని "దాటుగా ప్రవేశ పెడుతున్న" దన్న ఆరోపణను ఉక్కు శాఖ మంత్రి శ్రీ బి. ఆర్. భగత్ నేడు రాజ్యసభలో ఖండించారు.

ఈ ఆరోపణను అధికార కాంగ్రెస్ సభ్యుడు శ్రీ కృష్ణకాంత్ చేశారు. స్వాంతి ఇనుము ఉత్పత్తికి గోదావరి ప్రయివేట్ సంస్థకు లైసెన్సు ఇవ్వడం ఉక్కు ఉత్పత్తిలో ప్రయివేట్ రంగాన్ని దాటు ప్రవేశ పెడతమేనని శ్రీ కృష్ణకాంత్ అన్నారు.

ఆ ఆరోపణను ఖండిస్తూ శ్రీ భగత్ స్వాంతి ఇనుము ఉత్పత్తికి మాత్రమే పరిమితిచేస్తూ లైసెన్సు ఇవ్వడం జరిగిందని, కడ్డీల ఉత్పత్తికి అనుమతి ఇవ్వలేదని ఈ రోజున రికార్డులో ఉంచుకోవాలని అయన వివరించాడు

విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ ఉత్పత్తి శక్తి

విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ ఉత్పత్తి 20 లక్షల టన్నులు వుంటుందని, అయితే, ఫ్యాక్టరీ స్థల విస్తీర్ణం ఇంకా అగలేదని శ్రీ శే. వే. మల్లికార్జునుడు అడిగిన ప్రశ్నకు డిప్యూటీ మంత్రి శ్రీ మహీధర్ రెడ్డి తెలియజేశారు.

ప్రభుత్వ రంగంలోని ఫ్యాక్టరీలలో ఉక్కు ఉత్పత్తి అగ్గరల వల్ల వివిధ పార్టీలకు చెందిన సభ్యులు తమ ఆందోళనను వ్యక్తం చేశారు. ప్రస్తుత ఎంపకం విధానాన్ని కొంతమంది సభ్యులు విమర్శించి, ఆ విషయంపై ప్రత్యేక శ్రద్ధకు అవకాశం యివ్వాలని కోరారు.

ఈ విషయంలో కొద్దికాలం తర్వాత ఒక తీర్మానానికి లోక్‌సభ అనుమతించడం జరిగిందని. అందువల్ల ఈ విషయంపై తర్వాత వ్యవహరి వున్నదీ లేదీ ప్రభుత్వం చెప్పవలసి వుందని చైర్మన్ శ్రీ జి. ఎస్. పాఠక్ చెప్పారు

ఆర్. టి. సి, డిపో మేనేజర్ల మహాసభ

ముఖ్యమంత్రి చే ప్రారంభోత్సవం

హైదరాబాద్, నవంబరు 16— ఆంధ్రప్రదేశ్ ఆర్. టి. సి డిపో మేనేజర్ల మహాసభను రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డి ఈనెల 19 వ తేదీన ప్రారంభిస్తారు.

ట్రాన్స్‌పోర్టు మంత్రి డాక్టరు ఎం.ఎస్. లక్ష్మీనరసయ్య మహాసభకు అధ్యక్షత వహిస్తారు

1965 లో ఆర్. టి. సి ఏర్పడిన తరువాత డిపో మేనేజర్ల మహాసభ జరగడం ఇదే ప్రథమం. కార్పొరేషన్‌లో ప్రవేశపెడబడిన వికేంద్రీకరణ విధానం, డిపో మేనేజర్లను ఎదుర్కొనే వివిధ సమస్యలను గురించి మహాసభలో చర్చిస్తారు.

అడ్మినిస్ట్రేటివ్ కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ ఎన్. ఏ పేస్ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ శ్రీ గుబుదాస్ డిపో మేనేజర్ల సభకు అధ్యక్షత వహిస్తారు.

మందుల కంపెనీల వద్ద ఆరు లక్షల సేకరణ

లోకసభలో డాక్టర్ త్రిగుణసేన్‌పై ప్రతిపక్ష సభ్యుని ఆరోపణ: విచారణకు మంత్రి సంసిద్ధత

న్యూఢిల్లీ, నవంబరు 16— పార్టీ నిధులకోసం కలకత్తా పెట్రోలియం, రసాయనాల శాఖ మంత్రి డాక్టర్ త్రిగుణ సేన్ ఆరు లక్షల రూపాయలు వసూలుచేసినట్టు ఆరోపణ చేయడంతో నేడు లోకసభలో కొద్దిపాటి గందరగోళం జరిగింది.

శ్రీ క్యోర్మ్ యిదును ఆ ఆరోపణ చేయగానే మంత్రి డాక్టర్ సేన్ ఒలబడి ఆ విషయంపై విచారణకు పార్లమెంటరీ కమిటీని నియమించాలని స్పీకర్ శ్రీ జి. ఎస్. ధిల్లాన్‌ను కోరారు "ఆ ఆరోపణ తప్పుడుదని రుజువైతే ఆయన (శ్రీ ఐసు) రాజీనామా యిస్తారని. ఆ ఆరోపణ వాస్తవమని రుజువైతే నేను రాజీనామా యిస్తాను" అని డాక్టర్ సేన్ వివరాలు చేసినప్పుడు అధికార కాంగ్రెస్ సభ్యులు అల్లరిపెట్టి కొడుతూ హర్షధ్వానాలు చేశారు.

మందుల ఉత్పత్తిదారుల నుంచి కాంగ్రెస్ మంత్రులు ధనం వసూలు చేస్తున్నట్టు నమ్మకమైన వర్గాల ద్వారా తనకు తెలిసిందని శ్రీ ఐసు చెప్పారు.

ప్రాథమికంగా తన ముందు తీర్మానం ఏమీలేదని, "ఆరోపణ ప్రాథమికంగా యిస్తే పరిశీలిస్తా"నని శ్రీ ధిల్లాన్ చెప్పారు

తీవ్రమైన ఆ ఆరోపణ పరిశీలనకు పార్లమెంటరీ కమిటీకి నివేదించాలని శ్రీ అటల్ బిహారీ వాజ్‌పాయ్, శ్రీ ఎస్. ఎం. బెనర్జీ, శ్రీ వాజ్‌పాయ్‌కు మహా పెక్కుమంది సభ్యులు కోరారు.

కలకత్తాలోని మందుల ఉత్పత్తి దారుల నుంచి ఆరు లక్షల రూపాయలు వసూలు చేసినట్టు మంత్రిపై తీవ్రమైన ఆరోపణ చేయడం జరిగిందని శ్రీ పాయ్ వాదించారు. ఆ ఆరోపణను సవాల్ చేసి, విచారణకు సిద్ధమని మొదటిసారిగా మంత్రి ప్రకటించడంవల్ల హర్షం వెలిబుచ్చి, ఆ విషయాన్ని విచారణకు పార్లమెంటరీ కమిటీకి నివేదించాలని స్పీకరును ఆయన కోరారు. "లేకపోయినట్లయితే మన విధులను సక్రమంగా నిర్వహించినట్టు కాదు" అని అన్నారు.

డాక్టర్ సేన్: శ్రీ ఐసు నా పేరు రెండు సార్లు ప్రస్తావించారు. ఏ పాటి చిన్నమొత్తం తీసుకున్నట్టు రుజువైతే నేను రాజీనామా యిస్తాను. వాస్తవం కాకపోతే ఆయన రాజీనామా యివ్వాలి.

శ్రీ ఎస్.ఎం. బెనర్జీ మాట్లాడుతూ, ఒక సభ్యునిపైనగాని, మంత్రిపైనగాని తీవ్రమైన ఆరోపణలు వచ్చినప్పుడు వాటిని విచారించడానికి పార్లమెంటరీ కమిటీకి నివేదించే సంప్రదాయం వుందని చెప్పారు.

రాజకీయ పార్టీలకు నిధులు యివ్వడాన్ని చట్టం ద్వారా అరికట్టడం జరిగిందని, కాని, రాజకీయ పార్టీలకు యిచ్చేది గుప్త దానమని శ్రీ బెనర్జీ చెప్పారు.

విచారణ తరువాత ఆరోపణలు అవాస్తవమైనవని రుజువు అయినప్పుడు, ఆ ఆరోపణలు చేసిన సభ్యులు క్షమాపణ చెప్పవలసి ఉందని అంటువల్ల, ప్రజలలో నైతిక శక్తి పెరుగుతుందని శ్రీ బెనర్జీ అన్నారు.

ఆరోపణ చేయడంలో శ్రీ ఐసు అనుసరించిన విధానంవల్ల శ్రీ రణధీర్ సింగ్ అధ్యక్షతన తెలియజేశారు సభలో "అత్యంత రహస్యమైన ఆరోపణలు" తీసుకొంటియ్య ఎర్పరిస్తారు.

మందుల ఉత్పత్తిలో విదేశీ కంపెనీల గుత్తాధిపత్యం

దేశంలో వున్న 23 మందుల మందుల ఉత్పత్తి కంపెనీలలోను 63 విదేశీ కంపెనీలు మొత్తం వ్యాపారంలో 82 శాతాన్ని కంట్రోలు చేస్తున్నట్టు ప్రస్తుత సంవత్సరం జూన్ నెలలో ఎర్పాటుచేసిన మంత్రివర్గ సంఘం సమీక్షలో వెల్లడైనట్టు పెట్రోలియం, రసాయనాల శాఖ సైట్ మంత్రి శ్రీ డి. ఆర్. ఉదాస్ నేడు లోకసభలో ప్రశ్నోత్తరాల సమయంలో తెలియజేశారు

శ్రీ లఖన్ లాల్ కపూర్ అడిగిన ప్రశ్నకు సమాధానంగా మంత్రి ఈ విషయం తెలియజేశారు.

64 విదేశీ కంపెనీలలోను 45 కంపెనీలు 1968-69 సంవత్సరంలో 141 కోట్లు, 1969-70లో 164 కోట్ల రూపాయల వ్యాపారం చేసినట్టు ఆ పరిశీలనలో వెల్లడైనదని శ్రీ ఉదాస్ చెప్పారు.

విదేశీ మందుల ఉత్పత్తి కంపెనీల లాభాల విషయం వాటిని సక్రమంగా కంట్రోలు చేసే విషయం పరిశీలిస్తామని మంత్రి హామీ ఇచ్చారు.

ధరలు పెరిగాయన్న వాదనను శ్రీ ఉదాస్, శ్రీ త్రిగుణసేన్‌లు అంగీకరించలేదు అక్కడక్కడి కొరత మాత్రం ఎర్పడిందని. దానిని తొలగించడానికి చర్యలు తీసుకున్నట్టు వారు చెప్పారు.

మందుల ధరలను తగ్గించడానికి తీసుకున్న వివిధ చర్యలను శ్రీ ఉదాస్ వివరించారు

జాతీయకరణ చేయాలనే పేరుతో మందుల కంపెనీలను జాతీయం చేయడం వల్ల తనకు విశ్వాసం లేదని డాక్టర్ సేన్ చెప్పారు.

విశాఖపట్నంలో జింక్ శుద్ధి కర్మాగార స్థాపన

కేంద్రం నిర్ణయంపై లోకసభలో మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, నవంబరు 16— విశాఖపట్నంలో మొత్తం 21.4 కోట్ల రూపాయల పెట్టుబడితో పబ్లిక్ రంగంలో జింక్ శుద్ధి కర్మాగారాన్ని స్థాపించడానికి కేంద్ర ప్రభుత్వం నిశ్చయించినట్టు నేడు లోకసభలో గమలు. లోహాల శాఖ సహాయమంత్రి శ్రీ వీరేంద్ర సింగ్ ప్రకటించారు.

శ్రీ ఎస్ ఆర్. దయాని ప్రశ్నకు సమాధానంగా మంత్రి ఈ విషయాన్ని వెల్లడించారు.

ఈ కర్మాగారంలో సాలుకు 30,000 టన్నుల జింక్ ఉత్పత్తి కానుంది, అంతే కాకుండా 45 640 టన్నుల సల్ఫ్యూరిక్ యాసిడ్, 114 7 టన్నుల కాడియం రజతం, 2 130 టన్నుల ఎరుపుద్దమైన సీసం, 1 500 టన్నుల జింక్ యాక్సైడ్ కూడా ఉత్పత్తి అవుతాయని అయన చెప్పారు

దేశంలో ప్రస్తుతం నడిపిస్తున్న జింక్ శుద్ధి కర్మాగారాల నుంచి సప్లయి కాని మిడిపరికను (ప్రస్తుతం ఇది వ్యర్థ అవుతున్నది) ఉపయోగించడంతోపాటు విశాఖపట్టణం కర్మాగారానికి దేశీయమంచి దీర్ఘకాల ప్రాతిపదికపై గ్రేడ్ కాన్సెంట్రేట్స్‌ను దిగుమతి చేసుకొనడానికి చేయవలసి ఎర్పాట్లకు తుది రూపు మివ్వవలసి వుందని అయన చెప్పారు.

కోటిపల్లివద్ద లాంచీ ప్రమాదం: ఒకని మృతి

రాజమండ్రి, నవంబరు 16— కన్న కోటిపల్లివద్ద గోదావరిలో సంభవించిన లాంచీ ప్రమాదంలో ఒకరు మరణించారు. ప్రమాదం జరిగిన సమయంలో లాంచీలో దాదాపుమంది ప్రయాణీకులు వున్నట్టు అధికారులు తెలియచేశారు.

ఆంధ్ర యూనివర్శిటీ ఎం. ఇ. పరీక్ష ఫలితాలు

వాల్తేరు, నవంబరు 16—10 0 జూన్‌లో జరిగిన పెక్కండి సెమిస్టర్ ఎం. ఇ మెకానికల్ ఇంజనీరింగ్ పరీక్షల దిగువ రిజల్టు నెంబర్లగల అభ్యర్థులు ఉత్తీర్ణులైనట్టు ఆంధ్ర యూనివర్శిటీ రిజిస్ట్రార్ ప్రకటిస్తున్నారు

పూర్తి పరీక్ష 35 36 37 38 39 4 43 44 45 46 48

అడ్వాన్స్ మాథమాటిక్స్ 11 : 40 49

ఇన్‌స్ట్రుమెంటేషన్ : 40 మార్కులే

మెకానికల్ వైబ్రేషన్: 49 51 54

అడ్వాన్స్ హీటింగ్ మెకానిక్స్: 40 4

వెబినార్ : 35 36 37 38 39 40 4 43 44 45 46

ఎం. టెక్. డిగ్రీ

వాల్తేరు నవంబరు 16 — ఎం. టెక్ (కెమికల్ ఇంజనీరింగ్ డిగ్రీ పొందడానికి దిగువ పేర్కొన్న అభ్యర్థులను అర్హులుగా ఎంపికైనట్లు ఆంధ్ర యూనివర్శిటీ రిజిస్ట్రార్ ప్రకటిస్తున్నారు

నెం. 3, 4 ఇద్దరికి ప్రథమశ్రేణి లభించింది.

సిరియాలో కొందరి నాయకుల విడుదల

దమాస్కస్‌లో ప్రదర్శనలపై భద్రతాదళాల లాఠీఛార్జి

బీరూట్, నవంబరు 16— ఇంతకు ముందు సిరియాలో పాలకపక్షమైన బాత్ పార్టీ అతివాది నాయకులు నూరుద్దీన్ అల్ అటాసీకి అధికారం అప్పగించాలని కోరుతూ దమాస్కస్‌లో విన్న ప్రదర్శనలు జరుపుతున్న విద్యార్థులు, కార్మికులు రైతులను చెదరగొట్టేందుకు భద్రతాదళాలు లాఠీలు ప్రయోగించాయి. గాలిలోకి తుపాకులు పేల్చాయి.

అటాసీ ప్రధానత్వం, తిరుగుబాటుచేసి అధికారంలోకి వచ్చిన మితవాద జనరల్ హఫీజ్ అస్సాద్ అధ్యక్షత వహించిన గృహ నిర్బంధంలో వున్నాడు.

"నెత్తిమీద" పాలన అంతం కావాలని ప్రదర్శకులు నినాదాలిచ్చారు. సెక్యూరిటీ దళాలు అనేకమంది ముఖ్య నాయకులను అరెస్టు చేశాయి

ఇది ఇలా వుండగా అస్సాద్ నాయకత్వాన్ని బలపరుస్తూ మరికొందరు నినాదాలిస్తూ ప్రదర్శన జరిపారు.

నాయకుల విడుదల

తిరుగుబాటు చేసి అధికారాన్ని హస్తగతం చేసుకొనే సందర్భంగా రక్షణమంత్రి అస్సాద్ అరెస్టు చేసిన బాత్ పార్టీ నాయకులలో ముగ్గురు అతివాదులను మినహా మిగిలిన వారందరినీ విడిచిపెట్టారు

గృహ నిర్బంధంలోనున్న ప్రెసిడెంట్ అటాసీని విడుదల చేశారు.

ఇంకా నిర్బంధంలో వున్నవారిలో పాత సహాయ కార్యదర్శి హాలాకీద్, మరొక ఇద్దరు నాయకులు వున్నారు

బాత్ పార్టీ నాయకత్వం ప్రకటన

బాత్ పార్టీ, అంతర్జాతీయ నాయకత్వం నిన్న ఒక ప్రకటన చేస్తూ, పార్టీ నాయకత్వంపై జనరల్ అస్సాద్ దాడి, సిరియాను మిగతా అరబ్ ప్రపంచాన్ని సామ్యవాద పెత్తనం క్రిందకు తీసుకుపోవడానికి ఉద్దేశించిన కుట్ర అని చెప్పింది.

అమెరికా పశ్చిమాసియా శాంతి ప్రయత్నాలకు సహాయపడేందుకు ఈ కుట్ర ఉద్దేశించబడిందని చెప్పింది. అయితే ఈ ప్రయత్నాలు ప్రజాబాహుళ్యం తీసే దెబ్బలకు కూలిపోక తప్పదని హెచ్చరించింది.

ఈజిప్టు ప్రధాని ఫౌజీ రాజీనామాకు ప్రెసిడెంట్ ఆమోదం

నూతన మంత్రివర్గం ఏర్పాటు యత్నాలు

కయిరో, నవంబరు 16— ఈజిప్టు ప్రెసిడెంట్ అన్వర్ సాదత్ విన్నవాత్రి ప్రధాని మహ్మద్ ఫౌజీ రాజీనామాను ఆమోదించారు.

ఫౌజీ నూతన ప్రధానత్వాన్ని ఏర్పాటు చేయవలసిందిగా సాదత్ కోరార

తూర్పు పాకిస్తాన్‌లో మూడు లక్షలమంది మృతి

గురువారంనాడు సంభవించిన జలప్రళయంలో మరొక లక్షమంది జాడ తెలియని ఘోరస్థితి

ఢాకా, నవంబర్ 15—

ఈ శతాబ్దంలో కనీవిని ఎరుగనంతగా తూర్పుపాకిస్తాన్‌లో వచ్చిన పెనుతుపాను ఫలితంగా 3,00 000 మంది మరణించి వుంటారని అనధికారవర్గాల అంచనా.

అయితే పాకిస్తాన్ రేడియో మాత్రం 16,000 మంది మరణించినట్టు నిన్న రాత్రి ప్రకటించింది.

ప్రాణ నష్టం ఇంకా ఎక్కువగానే వుండవచ్చునని అనధికార వర్గాలవల్ల తెలుస్తున్నది.

ప్రెసిడెంట్ యాహ్యాఖాన్ రావల్పిండి ప్రయాణాన్ని రద్దుచేసుకొని రేపు విదేశంలో తుపాను బీభత్సానికి గురైన ప్రాంతాలను చూస్తాడు.

మృత దేహాలు

పటాకాయి జిల్లాలో నే 11 00 మృతదేహాలు కనుగొన్నట్లు అనధికార వార్తలద్వారా తెలియవచ్చింది.

పొరుగు జిల్లాలో మరొక 10 000 మృతదేహాలు కనుగొన్నారు

అయితే రేడియో ఢాకామాత్రం 11 168 మంది మరణించినట్టు ప్రకటించింది

నమితి శేకు సంఘేమ సంస్థ తూర్పు పాకిస్తానీకు అత్యవసర ప్రాతిపదికపై సహాయం కార్యక్రమాలను ప్రారంభించింది ఆహారం మందులను రెడ్‌క్రాస్ సంస్థ సప్లయిచేస్తున్నది.

గంగానది ముఖద్వారం వద్దగల హతియా దీవిలో 5000 మంది మరణించినట్లు ఢాకా వార్తలు తెలియజేస్తున్నాయి ఈ దీవిలో 60,000 మంది మరణించినట్లు ఇంతకుపూర్వం వచ్చిన వార్తలు తెలిపాయి అందులో 1.20 000 మంది వున్నారు వారికోసం మంచి మూటించి వుంటారని ఒక అధికార అంచనా ఆధారంగా వార్త వచ్చింది

భోలాదీవిలో మెయ్యుద్దీన్ మరణించారని అంటున్నారు.

హిందూ యాత్రికులు

దుర్గా దేవిని సందర్శించిన వేలాది హిందూ యాత్రికులు మరణించినట్లు వచ్చిన వార్తలు నిజం కావని అంటున్నారు.

ఈ దీవికి 10,000 నుంచి 20 000 మంది హిందువులు వెళ్ళారు.

చిటగాంగ్ రేవుకు హెచ్చు నష్టం జరిగింది.

భారతీయ నౌకలకోసం గాలింపు

ఆచూకీ తెలియకుండా పోయిన "ఇకమిత్ర" పరకుల రవాణా నౌక కోసం ఇండియా పై మానిక సిబ్బందికి చెందిన విమానం, రెండు నౌకలు ఎడు నిన్న గంభీరంగా తూర్పుపాకిస్తాన్ సముద్ర జలాలలో అన్వేషణ సాగించాయి అయితే. ఈ అన్వేషణ ఫలించలేదు.

రేపు ఉదయం తిరిగి గాలింపు చర్యలను ప్రారంభిస్తారు గాలింపు చర్యలకు పాకిస్తాన్ అధికారులు అనుమతించారు.

5.5 0 టన్నుల ఈ నౌక జనవరి, ఉక్కు మన్నుగు పదుకులను తీసుకొని కువైట్‌కు వెళుతున్నప్పుడు ఈ దుర్ఘటన జరిగింది

ఈ నౌకలో 40 మంది సిబ్బందివున్నారు

మొన్న 12 వ తేదీన ఈ నౌక నుంచి ఒక వర్తమానం వచ్చింది అప్పుడు ఆ నౌక సముద్రంలో 115 మైళ్ళ దూరంలో వుంది.

పెనుతుపాను ప్రాంతంలో వున్నట్టు ఆ నౌక మంచి వచ్చిన చివరి వర్తమానం తెలిపింది

ప్రపంచ రెడ్‌క్రాస్ విజ్ఞప్తి

తూర్పు పాకిస్తాన్‌లో ఉప్పెనకు గురైన ప్రాంతాల ప్రజలకు సహాయం చేయవలసిందిగా ప్రపంచ రెడ్‌క్రాస్ సంస్థ విజ్ఞప్తి చేసింది

అయితులక్షల సంఖ్యకి తక్షణం సహాయం చేయవలసి వున్నదని రెడ్‌క్రాస్ సంస్థ తెలిపింది. దుస్తులు, వస్త్రాలు, సాబూడి విద్యమిన్ టాబ్‌లెట్స్ వగైరా రూపంలో సహాయం అవసరమని విదేశాలకు ప్రపంచ రెడ్‌క్రాస్ విజ్ఞప్తిచేశారు.

ప్రపంచం బ్యాంకి బృందం సభ్యులు

ప్రపంచబ్యాంకి బృందం సభ్యులు నేటి ఉదయం సుడిషీంగా బరిసాల్‌కు చేరుకొన్నారు.

ఇంతకుపూర్వం వీరి ఆచూకీ తెలియక భయాందోళనలు చెందవలసి వచ్చింది.

నౌఖాళి జిల్లాలో లక్షమందికి పైగా మృతి

నౌఖాళి జిల్లాలో రెండు లక్షల మంది హతమయ్యారని లక్షమంది మరణించి వుండవచ్చునని అనధికార వార్తలద్వారా తెలుస్తున్నది.

తీర ప్రాంతాలలో రెండువేల దీవులపై ముప్పు అడుగులకుపైగా సముద్ర కెరటాలు పొంగినందువల్ల నది లక్షలమందికి పైగా నిర్మూలయ్యారు.

ఆ ప్రాంతంపైగా విమానంలో వెళ్ళిన ఒక చోటకుడు ఎడి వేల తరపుమైళ్ళ ప్రాంతం నష్టానికి గురైనట్లు అంచనా వేశారు.

పాకిస్తాన్ ప్రభుత్వం ధ్వంసమైనప్రమ్యాన్ని పునరుద్ధరించగలిగి, దిక్కు మొక్కు లేకుండాపోయిన ప్రాంతంతో సంబంధాలు పెటుకోగలిగితే నష్టపడినవారి సంఖ్య మరింత ఎక్కువగావుండే అవకాశాలు వున్నాయి

పోస్టుకార్డు ధర హెచ్చింపు

కేంద్ర మంత్రి శ్రీ సత్యనారాయణసిన్హా వివరణ

న్యూఢిల్లీ, నవంబర్ 15— నవి ఫైసల పోస్టుకార్డు బట్వాడాకు తంతి-తపాలా శాఖకు 16 4 పైసలు వ్యయమవుతుంది.

ఆకాశవాణి విద్యార్థించిన గ్రామీణ కేంద్ర కమ్యూనికేషన్ల మంత్రి శ్రీ సత్యనారాయణ సిన్హా ఈ వివరం నేడు వెల్లడించారు

పోస్టు కార్డుల మీద పాలిన 6 61 కోట్ల రూపాయల నష్టం వస్తున్నదని ఆయన అన్నారు

పోస్టు కార్డు వివరంలో నూటికి 4 పంతుల వరకు సర్దుబాటు అవ్వవచ్చునని టారిఫ్ కమిషన్ సూచించిందని దాని ప్రకారం పోస్టు కార్డు వెల 12 పైసల వరకు పెంచాలని ఆయన అన్నారు.

ఇండో-సోవియట్ మైత్రికి నెహ్రూ కృషి

'సోవియట్ ల్యాండ్' నెహ్రూ అవార్డుల ప్రదానోత్సవ సభలో ప్రశంస

న్యూఢిల్లీ, నవంబరు 15— 1970 వ సంవత్సరం సోవియట్ ల్యాండ్ నెహ్రూ అవార్డుల ప్రదానోత్సవ సభలో ప్రసంగించిన పత్రికలందిరూ ఇండో — సోవియట్ మైత్రికి నెహ్రూ చేసిన కృషిని ప్రశంసించారు.

అవార్డుల ప్రదానం చేయవలసిన రాష్ట్రపతి శ్రీ గిరి సభకు రాలేనందున ఆ కార్యక్రమాన్ని కేంద్ర పౌర విమానయానశాఖ మంత్రి డాక్టర్ కరణ్‌సింగ్ నిర్వహించారు.

డాక్టర్ కరణ్‌సింగ్‌తోపాటు సభలో సోవియట్ రాయబారి ఎన్. ఎస్. పగోల్ సోవియట్ ల్యాండ్ నెహ్రూ అవార్డు విజేత రమేశ్ గుండేవ్. ఇండో సోవియట్ మైత్రిసంఘం అధ్యక్షులు శ్రీ కె. సి. ఎస్. మీనన్ ప్రభృతులు ప్రసంగించారు

ఒక్కొక్కరికి ఎనిమిది వేల రూపాయలు, ఇచ్చే ఈ అవార్డును హిందీ నవలా రచయిత అమృత్‌లాల్ నాగర్, మళయాళ నవలా రచయిత శ్రీ ఎల్. పి కేశవదేవ్‌కు, తదుపరి ఓపరాకు అందజేశారు.

ఈ సమావేశానికి గ్రహీతలను రెండువారాల పాటు సోవియట్ పర్యటనకు తీసుకువెళతారు.

మెదడు ఆపరేషన్‌లకు ఉపయోగపడే కనుగొనటం

భారతీయ నిపుణుల అద్భుత విజయం

న్యూఢిల్లీ నవంబరు 15 — ఇక్కడి వున్న భారతీయ వైద్య పరిశోధన సంస్థ పెద్దమెదడు శస్త్రచికిత్సలో ఉపయోగపడే కనుగొనటాన్ని తయారుచేసినట్టు సంస్థలో పనిచేస్తున్న డాక్టర్ సి ఉపాధ్యాయ నేడు తెలియజేశారు.

ఈ కనుగొనటం ఇండియాలో తయారు చేయబడింది పైగా చాలా తక్కువ

డాక్టర్ ఉపాధ్యాయ సంస్థకు చెందిన పిల్లల శస్త్రచికిత్సా విభాగంలో అసోసియేట్ ప్రొఫెసర్‌గా వుంటున్నారు.

అంధత్వం, పక్షవాతం వయస్సులో పాటు తెలివితేటలు పెరగకపోగా కుంచించుకు పోయేందుకు కారణమైన తల పెరుగుదలతో బాధపడే శిశువులకు తీ "కనుగొనటం వర్తిస్తుందని ఆయన అన్నారు.

తూర్పుపాకిస్తాన్ తుపాను బీభత్సం

(1 వ పేజీ తరువాయి)

ఈ నిర్దిష్ట సమయంలో అమెరికా నుంచి ఏ రకమైన సహాయం అవసరమో విర్ణయించేందుకు పాకిస్తాన్ అధికారులతో తూర్పుని చక్కదిద్దవలసిందిగా విక్టర్ అమెరికా రాయబారికి ఆదేశించారు.

హిందూ యాత్రికులు

తూర్పు పాకిస్తాన్ పర్యటనకు వెళ్ళిన హిందూ యాత్రికులు వాతావరణం సరిగా లేనందున వెళ్ళదలచుకున్న దూర్గా దేవికి చేరుకోలేదని. అందువల్ల యాత్రికుల నష్టం నన్ను తగ్గిస్తుందని ఢిల్లీలో అధికార వర్గాలు తెలిపాయి.

సహాయ కార్యక్రమాలకు యాహ్యాఖాన్ పర్యవేక్షణ

తూర్పు పాకిస్తాన్‌లో సహాయ కార్యక్రమాలను ప్రెసిడెంటు యాహ్యాఖాన్ స్వయంగా పర్యవేక్షిస్తున్నారు.

పోప్ పాల్ ఒక సానుభూతి సందేశం పంపించారు.

అంతర్జాతీయ సహకారానికి విజ్ఞప్తులు వెళ్ళాయి. ఇంత బీభత్సం మూలంగా ఏర్పడిన లోగాలు రాకుండా మందులు మాకులు చెంటనే సప్లయి చేయాలని కంటిన్యు ఐటి లు పాలు పిడమిన్లు సప్లయిచేయాలని రెడ్‌క్రాస్ సొసైటీల సమాఖ్య ఎనీవాయుంచి విజ్ఞప్తి చేసింది

సైనికదళాల తరలింపు

చిటగాంగ్ నుంచి నౌఖాలికి పాకిస్తానీ సైనిక దళాలు హుటాహుటిన సహాయ కార్యక్రమాలకై తరలివెళ్ళాయి.

త్రివిధ సహాయక గురైన ప్రాంతాలకు ప్రజల సహకారం అందుకు, రెస్క్యూలు, డీపులు, రారి సైనిక శకటాలు వెళ్ళాయి.

అయితే సహాయక పనులు దాదాపుగా లేవన్న హెచ్చరికలుకూడా చేశారు

ఉథాంట్ సందేశం

తూర్పు పాకిస్తాన్‌కు సహాయం ప్రకటిస్తూ బర్మాదేశ్య సమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్ ప్రెసిడెంట్ యాహ్యాఖాన్‌కు ఒక సందేశం పంపించారు.

ఆ సందేశంలో ఆయన జరిగిన ఘోర కరమిల్ల పంతాలం వ్యక్తంచేశారు పార్యమైన సహాయాన్ని సమితి అందిస్తుందని ఆయన అన్నారు.

నామరూపాలు లేకుండాపోయిన నాలుగు దీవులు

ఢాకా, నవంబర్ 16— తూర్పు పాకిస్తాన్ నుంచి విడదీసివేసిన ఉన్నత మూలంగా సంగారాబాదంలోని కనిపించ నాలుగు దీవులైనా నామరూపాలు లేకుండా కొట్టుకుపోయినట్టు, ఈ దీవులలో నివసించేవారు కొట్టుకుపోయినట్టు సమాచారం అందినట్టు పాకిస్తాన్ ప్రభుత్వం అధికారులు అభిప్రాయపడ్డారు.

వరిలోగా మృతుల సంఖ్య లక్షలసంఖ్యలో వుండవచ్చునని అనుకుంటున్నారు

తుపానొచ్చినవారు పోగా హతియా, రామగతిక్, దార్లదార్, భోలా దీవులలో కొద్దిమందిగా మిగిలినవారిని గుర్తించడం తేలికేనని అధికారులు అంటున్నారు. ఈదీవులు గంగానది డెల్టాలో ఢాకాకు దక్షిణంగా 96 కిలోమీటర్లలో వున్నాయి.

కడచిన శుక్రవారంనుంచి ఇయిటి ప్రాంతంలో సంబంధాలు పూర్తిగా తెగిపోయినవాడు ఎలాగోలా బ్రతికి బయట డిస్ప్పుడు మృతులసంఖ్య ఎంత స్పష్టంగా తెలుస్తుంది. ఈ సంఖ్య పెరగవచ్చునని అనుకుంటున్నారు.

బ్రిటిష్ ఇంజనీర్ అంచనా

ఇప్పటికి పొరుగుగ్యాగాని ప్రాంతాలపై విమానంలో ఎయ్యటింది పర్యేంచిన బ్రిటిష్ ఇంజనీర్ ఒకడు తీవ్ర నష్టానికి గురైన వారినెలో దీనికి దక్షిణంగాను, పశ్చిమంగాను వున్న దీవులను పెయ్యి చదరపుమైళ్ళ పర్యంతం పరిశీలించిన పిమ్మట ఒక ప్రకటన చేశారు. అందులో అయన "వెంటనే సహాయ కార్యక్రమాలు అమలుజరపవలసిన అవసరం వుంది" అని చెప్పారు.

"కొందరు జీవించి వున్నట్టు కనబడుతుంది కాని చెట్టు కదలికలు కనిపించడం లేదు అని అయన అన్నారు.

చంద్రకక్ష్యలో లూనా-17

మాస్కో, నవంబర్ 15— రష్యా ప్రయోగించిన లూనా-17 ఇప్పుడు చంద్ర మండలం కక్ష్యలో పరిభ్రమిస్తున్నట్టు టాస్ వార్తా సంస్థ ప్రకటించింది

ప్రతి గంటా 56 నిమిషాలకు ఒకసారి లూనా-17 చంద్రుని చుట్టు తిరుగుతున్నది.

"నెహ్రూ సంప్రదాయాన్ని పరిరక్షించాలి"

కేంద్ర మంత్రి శ్రీ ఫాడిల్కార్ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, నవంబరు 16— నెహ్రూ సంప్రదాయానికి "ఒకమైన ప్రమాదం వచ్చిందని. నెహ్రూ మాజీ సహచరులు ఆ సంప్రదాయాన్ని దాడి ప్రారంభించారని కేంద్ర సప్లయిస్ శాఖ నేడు మంత్రి ఎ అరికి ఫాడిల్కార్ నేడు హెచ్చరించారు

నెహ్రూ కీర్తిప్రతిష్ఠలను దెబ్బతీసేయత్నాలకు వ్యతిరేకంగా జరిపే పోరాటం, అధికార కాంగ్రెసుకు మాత్రమే జరిగిపుండరాదని. ఏకాభిప్రాయపడక దానిని నడిపాలని నెహ్రూతో జరిగిన అధ్యక్షుడు యస్ సదస్సులో మాట్లాడుతూ అన్నారు.

నెహ్రూ పాటించిన విలువలు మరుగుపరిచేందుకుకూడా ఆయన జీవనాదర్శాలు ఇప్పుడు అంగీకరించేందుకులేవని అన్నారు. ప్రతిపక్ష కాంగ్రెసు నెహ్రూ జయంతిని కూడా జరుపలేదని కాంగ్రెసు సమైక్యంగా వున్నప్పుడు నెహ్రూ జయంతిని జరపడం సంప్రదాయంగా వచ్చిందని ఆయన అన్నారు

సాధ్యమైతే నెహ్రూ కీర్తి ప్రతిష్ఠలను దెబ్బతీయాలని వారి సంకల్పమని. అయితే ఇది బహిరంగంగా చేసే ధైర్యంలేదని, అందుచేతనే మన దేశ ప్రజలకు నెహ్రూ అప్పగించిన సంప్రదాయాన్ని పరిరక్షించాలని ప్రయత్నిస్తున్న శ్రీమతి ఇందిరా గాంధీపై దాడికి వారు ప్రయత్నిస్తున్నారని ఆయన అన్నారు

వారి "పరివర్తన కార్యక్రమం" ప్రధాని ఇందిరా గాంధీని పదవినుంచి తొలగించడమని ఆయన అన్నారు.

శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి కృతికి గురించి కూడా దర్యాప్తు జరపాలని కోరడం గురించి ఆయన ప్రస్తావించి అరబ్ పోషిస్తు చేసేలో సంబంధాలను అభివృద్ధిపరచుకొంటూ దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థను బలపరిచేందుకు ప్రధాని జరిపే అవిశ్రాంతి పాలు చేయడానికి అన్ని శక్తులు ప్రతిపక్షంలో చేరినట్లు ఆయన పేర్కొన్నారు.

శ్రీమతి ఇందిరా గాంధీని సమర్థించి కొంగిందుకంటే ప్రతిపక్షం సంతృప్తి చెందదని. నెహ్రూ సంప్రదాయాన్ని కూడా "నమూది చేయడమే దాని లక్ష్యమని అన్నాడు

కేంద్ర పారిశ్రామికాభివృద్ధి శాఖ మంత్రి శ్రీ దినేష్‌సింగ్ కూడా ప్రసంగించారు

ప్రిన్స్ సిహానౌక్ సందేశం

పదవీచ్యుతులైన కంబోడియన్ అధినేత ప్రిన్స్ సిహానౌక్ ఒక సందేశం పంపుతూ నెహ్రూ సేవలను కొనియాడారు.

సామ్రాజ్య వాదానికి వ్యతిరేకంగా నెహ్రూ జరిపిన పోరాటాన్ని కొనియాడ సహకారసంపట్ల ఆయన విశ్వాసాన్ని గురించి ప్రిన్స్ సిహానౌక్ ప్రస్తావించారు.

"మహారాష్ట్ర బంద్"

వచ్చే 24 వ తేదీన నిర్వహణకు కార్యాచరణ సంఘం నిర్ణయం

బొంబాయి నవంబరు 15— మహారాష్ట్ర ప్రభుత్వోద్యోగుల నిరవధిక సమ్మెకు సానుభూతిగా వచ్చే 24 వ తేదీన "మహారాష్ట్ర బంద్" ను నిర్వహించాలని కేంద్ర ఫెడియూనియన్ల కార్యాచరణ సంఘం నేడు నిర్ణయించింది

అన్ని ట్రేడ్ యూనియన్ సంస్థలకు కార్యాచరణ సంఘంలో సభ్యత్వంవుంది.

బెంగాల్‌లో తక్షణమే ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టం

అమలు జరిపాలని రాజ్యసభలో స్వతంత్ర పార్టీ సభ్యుడు శ్రీ మెహతా ఉద్ఘాటన

న్యూఢిల్లీ, నవంబర్ 16—

క్షీణించిన పశ్చిమ బెంగాల్‌లో త్వరగా సాధారణ పరిస్థితులను ఏర్పరచడానికి తక్షణమే ఆ రాష్ట్రంలో ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టాన్ని అమలుజరిపాలని రాజ్యసభలో స్వతంత్ర పార్టీ సభ్యుడు శ్రీ ఎం ఎన్. మెహతా నేడు ప్రభుత్వాన్ని కోరారు.

బెంగాల్‌లో పరిస్థితుల్ని స్వల్పవ్యవధిలో తుడుపు ప్రారంభిస్తూ అయిన అలా అన్నారు శాంతి భద్రతలను కాపాడడంలో ఘోరంగా విఫలమైన ఇవన్నదు శ్రీధరానికి బదులుగా ఎరిసి తుడను అదుపులోకి తీసుకొనిగాక సమస్యలు విడమించాలని కూడా ఆయన సూచించారు.

పశ్చిమబెంగాల్‌లో, విధానికి మొత్తం మీద దేశంలో శాంతిభద్రతలు ఎంతగా క్షీణించాయంటే దేశం అగ్నిపర్వతంమీద వున్నట్టు వుందని శ్రీ మెహతా పేర్కొన్నారు

నక్సలైట్ల అనిపిడే అల్పసంఖ్యాకులు మొత్తం జాతిని బెదిరిస్తున్నారని హత్యలు దాడులు, పిల్లలపై అమాయక స్త్రీలపై పెరిగిపోతున్నాయని పశ్చిమ బెంగాల్‌లో పరిస్థితిపై కేంద్ర ప్రభుత్వం జాగ్రత్త నుంచి తప్పించుకొని పోకూడదని ఆయన పేర్కొన్నారు.

నిరవధిక సర్వసమ్మెవల్ల శ్రద్ధ వహించాలంటూ ఉద్ఘాటిస్తున్న కేంద్ర ప్రభుత్వం గవర్నర్లను మార్చడంలో మిన్నకుండున్నదని స్వతంత్ర పార్టీ సభ్యుడు ఆరోపించారు.

ఇంత హెచ్చుకాలం ముఖ్యమంత్రి పదవిలో మరొక రోజు కొనసాగలేదు.

శ్రీసుభాడియా తన 28వ సంవత్సరం లోనే 1946 లో మంత్రి పదవిని స్వీకరించారు. అప్పుడు శ్రీ మాణిక్యలాల్‌వర్మ ముఖ్యమంత్రి

ఎస్. జి. టి. ల సమ్మె కొనసాగింపు

చర్చల ప్రయత్నం వైఫల్యం

బొంబాయి నవంబరు 15— అయిదు రోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వోద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వానికి మధ్య సంప్రదింపులు ప్రారంభించేందుకు అనుకూల వాతావరణం సృష్టించడానికి ప్రతిపక్ష నాయకుడు శ్రీ కె. ఎస్ ధులుప్ చేసిన ప్రయత్నం విఫలమయింది

ఎస్ జి టి ల నాయకులతో చర్చించి జరిపిన తరువాత శ్రీ ధులుప్ ముఖ్యమంత్రితో సంప్రతింపులు జరిపారు.

సమ్మె విరమించనిదే తాను ఎస్ జి టి ల ప్రతినిధులతో సంప్రతింపులు జరపనని ముఖ్యమంత్రి ప్రకటించారు.

పరిపరివృత్తి కలం: షెడ్యూల్డు కులాల జాబితా

హైదరాబాద్ నవంబరు 15— "పరివర్తన" అనగానే, షెడ్యూల్డు కులాల ఎటికల చేర్పులని. ఆ సంఘం ఇటీవల మాజీ డిప్యూటీ చేయిర్ శ్రీ కాకాలా అధ్యక్షతన సమావేశమై తీర్మానించింది.

ఆదాయం పన్ను శాఖ దాడులు

శ్రీ ఎ. ఎల్. శ్రీనివాసన్ విమర్శ

మద్రాసు, నవంబరు 15— ఆదాయపన్ను శాఖ ఇటీవల జరిపిన దాడులవల్ల తమిళనాడులోని పేపర్ పారిశ్రామిక రంగం బాగా ఆందోళన చెందినట్టు దక్షిణ భారత పేపర్ వ్యాపార మండలి కార్యదర్శి శ్రీ ఎ. ఎల్. శ్రీనివాసన్ నేడొక ప్రకటనలో తెలియజేశారు

ఒక్క పేపర్ పరిశ్రమపైనే ఈ దాడులు ప్రత్యేకించి ఎందుకు జరగాలో అర్థం కావడం లేదని ఆయన విమర్శించారు.

ప్రకృతి వైపరీత్యాలు, అత్యవసర పరిస్థితులలో చేస్తున్న సేవలకూడా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు సమ్మెల రూపంలో పేపర్ పరిశ్రమ కోట్లకొద్దీ రూపాయలు చెల్లిస్తున్నదని శ్రీ శ్రీనివాసన్ పేర్కొన్నారు.



పెద్దకర్మ

దేవభక్తుని వెంకటప్పయ్య

గారు 13-11 1970 న దివంగతులైనారు. పెద్దకర్మ 22-11-70 న గుంటూరులో చేయబోయే తరువాయిదిన

ఇట్లు,

భార్య : గంగాభవానమ్మ

పుత్రుడు : లక్ష్మీనరసింహారావు

పుత్రికలు : సూర్యదేవర సరోజినీదేవి

జననం : 25-3-1903

మరణం : 13-11-1970

సమైక్యాంధ్ర పరిస్థితులు

శాంతియుతంగా పరీక్షల నిర్వహణ

నక్సలైట్ల బెడద దృష్ట్యా కట్టుదిట్టమైన చర్యలు గైకొనడానికి ప్రభుత్వం నిర్ణయం

కలకత్తా నవంబరు 15—

పరీక్ష కేంద్రాలపై నక్సలైట్ల దాడిజరిగే ప్రమాదం దృష్ట్యా శాంతియుతంగా పరీక్షలు జరిగేటట్టు చూడడానికి చర్యలు గైకొనడానికి పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం నిశ్చయించినట్టు గవర్నర్ ప్రధాన సలహాదారు శ్రీ బి. బి. ఘోష్ నేడిక్కడ తెలియజేశారు.

అయన ఒక విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పరీక్ష కేంద్రాలపై ఐయిదు మంది ఏమైనా దాడులు జరిగితే పరిరక్షించడానికి అక్కడ అవసరమైన పోలీసు కేంద్రాలు, హోం గార్డులు, జాతీయ వలంటీర్ దళాలను వుంచడానికి ఏర్పాట్లు జరిగినట్లు అయన తెలియజేశారు

పరీక్ష కేంద్రాలలో శాంతియుతంగా పరీక్షలు నడవడం ముఖ్యంగా ప్రభుత్వం బాధ్యత అయినా ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల సంరక్షకులు ప్రజలుకూడా సహకరించాలని అన్నారు.

శాంతియుతంగా పరీక్షలు నడిపడానికి ఎటువంటి సహాయం కావలసిందో తెలుసుకోవడానికి పోలీసు శాఖ విద్యా సంస్థల అధికారులతో సంప్రతించవలసి వచ్చినవి అన్ని పోలీసు సేషన్లకు ఆదేశించవలసిందిగా జిల్లా అధికారులకు ఆదేశాలు చేసినట్లు శ్రీ ఘోష్ చెప్పారు

తీవ్రవాదుల చర్యలను ప్రతిఘటించవలసిన అవసరతపై పత్రికాముఖంగా, వివిధ ప్రాంతాలలో ప్రతిఘటన పథకాలను నెలకొల్పాలని బంగ్లా కాంగ్రెసు, హార సంస్థ ప్రజలకిస్తున్నట్లు వచ్చిన వార్తలపై హర్షం ప్రకటించారు.

ఎస్. ఎస్. టి. సంఘటే ప్రదర్శనకు సంఘం

పరీక్షలు జరిగేప్పుడు దౌర్జన్య చర్యలను అదుపుచేయడానికి రాష్ట్రంలోని ఎడు వందల పాఠశాలలో ప్రతిఘటన సంఘాలను నెలకొల్పడానికి ప్రజా సోదరుల పార్టీ పూనుకుంటుంది విద్యార్థి సంఘ నేడు నిర్ణయించింది.

ప్రభుత్వానికి బంగ్లా కాంగ్రెసు విజ్ఞప్తి

ప్రస్తుతం రాష్ట్రంలో వ్యాపించివున్న హింసాత్మక వాతావరణాన్ని నిర్మూలించడానికి కఠినచర్యలకు పైగా గైకొనవలసిందిగా బంగ్లా కాంగ్రెసు కార్యవర్గం నేడు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది

కార్యవర్గం నేడిక్కడి శ్రీ అజయ్ ముఖర్జీ అధ్యక్షతలో సమావేశమైంది.

ముఖ్యంగా పాఠశాలలలో పరీక్షలు, రాష్ట్రంలో ఎంతకాలం జరుగుతున్న సంక్షోభంలో ప్రస్తుతం వున్న శాంతి భద్రతల పరిస్థితి. రాజకీయ పరిస్థితులను కార్యవర్గం పరిశీలించింది

ప్రతిరోజూ మానవ హత్యాకాండ జరుగుతున్నందుకు కార్యవర్గం ఆందోళనను వ్యక్తంచేసింది

ఇటువంటి హింసాత్మక సంఘటనలను అణచివేయడానికి బలంగా వ్యవహరించే విధంగా చట్టం చదువుకు వ్యవహరించవలసిందని కూడా ప్రభుత్వాన్ని కోరింది

గుర్తు తెలియని రెండు శవాలు

కలకత్తా నగరంలో సుమారు నగర శివార్లలో పిక్కు కత్తితోట్లు గల రెండు గుర్తు తెలియని శవాలు కనిపించాయి.

తూర్పుకలకత్తా లేకపోతే ప్రాంతంలో ఏడు సంవత్సరాల చుట్టుపక్కల వయస్సు వున్న 24 ఎన్ పరగణాల జిల్లాలో ఒక పాలు పాలుపడ్డాడని ప్రాంతంలో 20 సంవత్సరాల యువకుడని వ్యక్తిదేహం కనిపించాయి.

ఉత్తర కలకత్తా తోరాదాని పోలీసు సమీప ప్రాంతంలో ఒక వ్యక్తిని కొందరు దుండగులు కత్తితో పొడిచివేశారు. అతనిని ఆసుపత్రిలో చేర్చారు.

వేటి ఉదయం ఆ ప్రాంతంలోని బిముగా స్వామి పరిధిలో కొందరు యువకులు బాంబులు ప్రేల్చారు. అయితే, ఎవరు గాయపడలేదు.

24 పరగణాల జిల్లా నౌపారాలో కమ్యూనిస్టు మార్క్సిస్టు పార్టీ కార్యకర్త బాంబులు ఒకరి మారణాయుధాలతో కొట్టారు అని గా కనిపించి అయిదుగురు తీవ్రంగా గాయపడినట్లు తెలుస్తున్నది.

బరెట్ గనుల మేనేజరు, మరొక జమేదార్ అపహరణ

ఖమ్మంజిల్లాలో ఉగ్రవాద కమ్యూనిస్టుల చర్య

కొత్తగూడెం నవంబరు 15—బ్రిటిష్ గనుల మేనేజరును, బేరియం కెమికల్స్ (గార్డ్) జమేదారును నిన్న కొందరు అపహరించినట్టు తెలుస్తున్నది.

అపహరించిన వారు ఉగ్రవాద కమ్యూనిస్టులని అనుమానిస్తున్నారు.

బ్రిటిష్ గనుల కార్యాలయానికి జీతం పెట్టారని కార్మికులను బెదరించారని తెలుస్తున్నది.

భూనిజాన్వేషణ కార్యక్రమాలకు కేంద్ర సహాయ సంస్థ

ప్రముఖ భూగర్భ శాస్త్రవేత్త సలహా

న్యూఢిల్లీ, నవంబరు 15— దేశంలో భూగర్భ సర్వే, భూనిజాన్వేషణ కార్యక్రమాలను మరింత ప్రోత్సాహపరిచేందుకు ఖనిజాభివృద్ధి కలిగించేందుకు ఖనిజాభివృద్ధి కేంద్రం ఏర్పాటుచేయాలని ప్రముఖ భూగర్భ శాస్త్రవేత్త డాక్టర్ కె. జాకబ్ సూచించారు.

అయన ఒక ప్రకటన చేస్తూ, అటువంటి కేంద్రం ఏర్పాటుచేసినదయితే ఇప్పుడు రాష్ట్రాలు చేస్తున్న అన్వేషణ కార్యక్రమాలను సమన్వయపరిచి తగినదవి అన్నారు.

ఎక్కువ బరువును తోలండి



డన్‌లప్ టైర్లే

భారతదేశపు అత్యంత ప్రియమైన టైరు

యు.పి. మంత్రివర్గంలో ఎస్. ఎస్. పి. సభ్యులు

రాజీనామా ఇవ్వాలని ప్రత్యర్థివర్గం నాయకుని సూచన

లక్నో, నవంబర్ 15— పార్టీ కార్యదర్శి శ్రీ జాన్ ఫెర్నాండెజ్, శ్రీ మధులిమాయేల అరెస్టులకు వ్యతిరేకంగా ఉపసంహరించుకున్నట్లు యు. పి. సంయుక్త విధాయక్ దళ్ మంత్రి వర్గంలో చేరినట్లు ఎస్. ఎస్. పి. ప్రత్యర్థి వర్గం నాయకుడు శ్రీ మసూద్ తెలిపారు.

మంత్రి వర్గంలో చేరినవారిని బయటికి రావలసిందిగా ఎస్. ఎస్. పి. శాసనసభ్యులలో మెజారిటి సభ్యులు కోరగలరని, వారు రాజీనామాచేసి బయటికి రాకపోతే వారిని బహిష్కరించక పలసిందిగా విపారమ చేయగలమని అయన అన్నారు.

రేపు ఎస్. ఎస్. పి లెజిస్లేటర్ పార్టీ సమావేశం జరుగుతుంది.

పెంట్రల్ ఉర్కీలాలో నిరసిహిరీలో పొగమంచు కారణంగా నవంబర్ 14 వ తేదీన ఒక బస్సుతో లారీ ఢీకొనగా 16 మంది మరణించారు.

No. 25694-D3-60 ది. 9.11.70

చిట్ టెండరు నోటీసు

నెం 25694-D3-60

తేదీ 3-10-70నకు

సవరణ

ఈ క్రింద నుదహరించిన పనికి టెండర్లు తీసుకొనుట రోజు 14-11-70 నుండి 25-12-70 వరకు మార్చబడినది.

పనిపేరు :— మద్రాసు-కలకత్తా రోడ్డు మైలు 424/4 నుండి 443/0 (కి. మీ. 721 నుండి 751 వరకు విజయవాడ-విశాఖపట్టణం రోడ్డు) వెడల్పు చేయుటకు మరియు గట్టిపరచుటకు.

టెండరు పారముల కొరకు దరఖాస్తు అమ తీసుకొను తేది 7.12.70 వరకు పొడిగించబడినది టెండరు షెడ్యూళ్ళు 8.12.70 నుండి 11.12.70 వరకు ఇవ్వబడును.

మిగిలిన వివరములలో మార్పులేదు.

(సం) సయ్యద్ బాద్షా మొహియుద్దీన్

సూపరింటెండింగు ఇంజనీరు.

పి.డబ్ల్యు.డి. ఆర్ అండ్ బి

కాకినాడ సర్కిలు, కాకినాడ.

వైద్య నిపుణులు రాక

పద్మశ్రీ డా. ఆర్. వి. రామారావు గారు

ప్రపంచ ప్రఖ్యాత వైద్యులు Dr. R. V. రామారావు గారు R. M. P. (and) S. M. P. క్రింద కేంద్రమంత్రుల ఆమోదముతో

మధుమేహము, ఆస్తమా, దగ్గు, రొమ్ముకాన్సర్, నరముల బలహీనత, దాతుబలహీనత, జీవితనుభం లేవివారు. వెంటనే మా వైద్యుని సంప్రదించండి. ఉచిత సంప్రదింపు.

ప్రోగ్రాం

తేది	సమయము	ప్రదేశం
9 మంది 12 వరకు	—	బొంబాయి-కారదా భవన్, మాటుంగా, బొంబాయి-19
14	—	అదోని-ఇంద్రభవన్ (బస్ స్టాండ్ వద్ద)
15	—	బళ్ళారి-మీనాక్షి లాడ్జి (దాక్షాయణి థియేటర్ వద్ద)
16	—	అనంతపురం-రాయల్ రిఫ్రెషింగ్ రూమ్ (బస్ స్టాండ్ వద్ద)
17	—	కడప-లాడ్జి ద్వారక (కలెక్టరు ఆఫీసు ఎదురుగా)
18	—	కర్నూలు-పంచ్ టూరిస్టు లాడ్జి (పార్కు రోడ్)
19	—	హైదరాబాద్ - శాతవాహన్ హోటల్ (కింగ్ కోఠి)
20	—	విజయవాడ. హోటల్ కిష్(సామా రంగంచౌక్ విజయవాడ 1
21	—	రాజమండ్రి - శాంతివిలాస్ లాడ్జి (మెయిన్ రోడ్)
22	—	తాడేపల్లిగూడెం - శాంతివిలాస్ (రైల్వే స్టేషను కెదురుగా)
23	—	గుంటూరు-ఉడిపి శ్రీకృష్ణభవన్ (మెయిన్ రోడ్)
24	—	చీరాల - జివి లాడ్జి
25	—	ఒంగోలు - హోటల్ అభిలాష్ (బస్ స్టాండ్ వద్ద) మెయిన్ రోడ్
26	—	నెల్లూరు-శ్రీ కొమల లాడ్జి (జె. జి. వీధి)

సంప్రదించవలసిన సమయము: ఉ॥ 8 నుండి సా॥ 4 వరకు

సంప్రదింపుధరు నిజ రూ. 3-00

Karthikeya Vaidyasalai,

PALNI P.O. (Tamil Nadu

ప్రజాక్షేమానికి పాటుబడిన మహానాయకుడు నెహ్రూ

ఆఫ్రో-ఆసియా దేశాల సదస్సులో చవాన్ ప్రభృతుల నివాళులు

న్యూఢిల్లీ, నవంబర్ 15—

జవహర్‌లాల్ నెహ్రూవలె ఎక్కువగా అధికారాలు చెలాయించిన వారుకాని, ఆ అధికారాలను ప్రజాహితం కోసమే ఉపయోగించిన నాయకుడు కాని దేశంలో లేనే లేరని కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ వై. బి. చవాన్ నేడిక్కడ అన్నారు.

నెహ్రూ జీవితంపై ఆఫ్రో-ఆసియా దేశాల సదస్సు ముగింపు సమావేశంలో అయన అలా అన్నారు.

భారత స్వాతంత్ర్య పోరాటాన్ని సక్రమ దృష్టితో చూచిన ఏకైక నాయకుడు జవహర్‌లాల్ నెహ్రూ మాత్రమేనని కూడా అయన అన్నారు.

కోట్లాది ప్రజల దృక్పథాన్ని మార్చిన మహా నాయకుడు కూడా అయిన నని కేంద్ర మంత్రి పేర్కొన్నారు.

తన జీవితం, అలాగే దేశ పరిణతి నెహ్రూ ఆదర్శాలతో మలచబడినాయని కూడా శ్రీ చవాన్ పేర్కొనారు.

ఈ సదస్సులో ప్రసంగించిన ప్రముఖులలో కేంద్ర మంత్రులు శ్రీ దినేష్‌సింగ్ శ్రీ పి. సి. భట్టా, కె. వి. రఘునాథరెడ్డి, పి. ఎస్. పి చైర్మన్ శ్రీ ఎస్. జి. గోరే ప్రొఫెసర్ హిరేన్ ముఖర్జీలు కూడా వున్నారు.

ముగింపు సదస్సుకు శ్రీ ముల్కరాజ్ ఆనంద్ అధ్యక్షత వహించారు.

వర్ధమాన దేశాలకు ఎగుమతులు

విదేశ వాణిజ్య శాఖ కార్యదర్శి వివరణ

న్యూఢిల్లీ, నవంబర్ 15— మన జాతీయోత్పత్తులలో కొంతవరకు వర్ధమాన దేశాల దిగుమతులకు ఐదులుగా ఎగుమతి చేయాలన్న ప్రతిపాదనను భారత ప్రభుత్వం పరిశీలిస్తున్నది.

ఈ ప్రతిపాదన కడపటి రూపుదిద్దు కొన్నదయితే ఉత్పత్తుల నిర్ణయం తదితర వివరాలపై వర్ధమాన దేశాలతో సంప్రతింపులు జరుగుతాయని విదేశవాణిజ్యమంత్రిత్వ శాఖ కార్యదర్శి శ్రీ కె. వి. లాల్ మీడియా ప్రకటించారు.

దేశంలో ప్రబలుతున్న సుఖవ్యాధులు

యజుపూర్ సభ ఆందోళన

జయపూర్, నవంబర్ 15— సాంఘిక ఆరోగ్యం నైతిక విలువల పరిరక్షణ భారతీయ సంస్థ 13 వ సమావేశం నేడిక్కడ మూసివేసింది.

దేశ ప్రజలలో సుఖవ్యాధులు ప్రబలుతున్నందుకు ఈ సమావేశం ఆందోళనను ప్రకటించింది.

ఈ సమావేశం మూడు రోజులపాటు జరిగింది.

దేశంలో ఏటా అన్నదానవరే రెండు కోట్ల మంది సుఖరోగాలతో బాధపడుతున్నారని ఈ సమావేశం ప్రకటించింది.

ఆర్జెంటైనా పోలీసు ఉన్నతాధికారి కాల్పి వేత

బ్యూనస్‌ఎయిర్స్, నవంబర్ 15 — ఆర్జెంటైనా ఫెడరల్ పోలీసు ప్రధాన సహాయాధికారి విన్న మరియుపాలో కాల్పివేశారు.

స్థానిక సర్వీసింగ్ స్టేషన్‌లో అయన తన కారుకు "గ్యాసు" నింపుకోవడానికి వేచివుండగా ఈ దుర్ఘటన జరిగినట్టు అధికార సమాచారంవల్ల తెలుస్తున్నది.

ఓస్వాల్‌కాండాల్ వయస్సు 45 సంవత్సరాలు.

భారతీయ కాలమానం ప్రకారం నేటి తెల్లవారుజామున మూడున్నర గంటలకు వేగంగా వెడుతున్న ఒక కారునుంది జరిగిన కాల్పులకు అయన మరణించారు.

కాండ్‌వాల్ ఎవరు దుండగి వెంటనే తెలియ లేదని పోలీసు శాఖ ప్రకటించింది.

అయితే, కాండ్‌వాల్ పోలీసుశాఖ రాజకీయ విభాగంలో పనిచేస్తున్నదేనట్లు ఇది వార్తా సన్నాహాలు వ్యాప్తి అయివుంటుందని పోలీసులు పేర్కొన్నారు.

"నక్సలైట్స్‌పై గట్టి చర్యలు తీసుకోవాలి"

త్రివేంద్రంలో శాంతిసేన సభ్యులచే నిరశనదీక్ష ప్రారంభం

త్రివేంద్రం, నవంబరు 16— "నక్సలైట్లను నిషేధించండి" "హంతకులను అరెస్టు చేసి, శిక్షించండి" "శాంతి భద్రతలను కాపాడాలి" "సమాధానపడడం చేతగాకపోతే వైదొలగండి" అంటూ నేటి ఉపవాసం ఇక్కడి సచివాలయం వద్ద ఒకరోజు లాంఛన నిరశన దీక్ష ప్రారంభించిన కేరళ శాంతి సేన వలంటీర్లు నినాదాలు చేశారు.

సంఘ వ్యతిరేక శక్తులపై ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకునేటట్లు చేయడానికి ప్రారంభించే ప్రజా ఉద్యమానికి ఇది ప్రారంభమని శాంతి సేన అధ్యక్షుడు శ్రీ విలియం కందబర చెప్పారు.

నక్సలైట్ ప్రమాదం పెరుగుతూ వస్తోందని తయారై నివారి, ఆ ప్రమాదాన్ని తొలగించడంలో ప్రభుత్వం విఫలమైతే, అధికారంలో కొనసాగడానికి ఆ ప్రభుత్వానికి హక్కు లేదని అయన అన్నారు.

ఈ సమయంలో గట్టి చర్య తీసుకోవలసిందని కేంద్రాన్ని కోరడానికి ఎడుగురితో కూడిన బృందాన్ని ఢిల్లీకి పంపిన సంకల్పం నిశ్చయించినట్టు శ్రీ కందబర చెప్పారు.

'పిరికిపంద స్టాలిన్'

కృశ్చెవ్ విమర్శ

న్యూయార్క్, నవంబర్ 16— స్టాలిన్ పిరికివాడని, అయన మానసికనితి పిరికిదైనది కాదని సోవియట్ మాజీ ప్రధాని నికితా కృశ్చెవ్ అభివర్ణించినట్టు 'లైఫ్' పత్రిక పేర్కొన్నది.

"కృశ్చెవ్ జ్ఞానకాలు' అన్న శీర్షికక్రింద ఆ పత్రిక ప్రచురించబోయే వ్యాసాలకు సమీక్షను వ్రాస్తూ అలా పేర్కొన్నది.

రెండవ ప్రపంచ యుద్ధంలో స్థానిక యుక్రెయిన్ రంగంలో ప్రదర్శించిన పిరికితనం బో.యిట్ కమ్యూనిస్టు పార్టీ అధ్యక్షుడిగా తొడ్పడుతుందని కృశ్చెవ్ ఆశించినట్టు ఆ పత్రిక వ్రాసింది.

నాలు సంచికలలో 'కృశ్చెవ్ జ్ఞానకాలు' అన్న శీర్షిక క్రింద వ్యాసాలు రాగాలు భాగాలుగా ప్రచురించబోతున్నట్టు ఆ పత్రిక ప్రకటిస్తూ ఆ వ్యాసంలోని అంశాలను వ్రాసింది.

స్టాలిన్‌కు పెక్కు సంవత్సరాల పహరా పడుతుగా వున్న కృశ్చెవ్ తన అనుభవాన్ని అలా చెప్పారు.

గతంలో జరిగినటువంటి పొరబాట్లను భావితరాలు చేయకూడదన్న ఆశాభావంతో కృశ్చెవ్ ముందు తరాలవారిని ఉద్బోధించారు.

ఆసియా మోటారు కార్ల పందెంలో భారతీయుని గెలుపు

ఢాకా, నవంబరు 15— ఢాకా నుంచి ఢాకా వరకు (4350 మైళ్లు) జరిగిన ఆసియా ద్వితీయ మోటారు కార్ల పందెంలో భారతీయ మోటారు కార్ల పందెంలో భారతీయ డ్రైవరు వజీర్ హుస్సేన్ గెలిచాడు.

'పార్టీలో సామరస్య సాధనకు ముఖ్యమంత్రి కృషి చేయాలి'

బీహార్ సంక్షోభంపై కొత్త కాంగ్రెసు పార్లమెంటరీబోర్డు సూచన

ఆంధ్రప్రదేశ్ శాసనసభకు ఉండి నియోజకవర్గం నుంచి అభ్యర్థిగా శ్రీమతి అండాళమ్మ నిర్ణయం

న్యూఢిల్లీ, నవంబర్ 15 —

పార్టీ సభ్యులకు, మిశ్రమ మంత్రివర్గంలోని ఇతర భాగస్వామ్య పార్టీల మధ్య సయోధ్య ఏర్పరచి, తన పార్టీ సభ్యుల ఇబ్బందులు తీర్చడానికి ముఖ్యమంత్రి కృషిచేయాలన్న నిర్ణయాన్ని కొత్త కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డు పునరుద్ఘాటించింది.

బోర్డుసమావేశం ఇక్కడి ఫిరోజ్ షా కోట్లా ప్రాంగణంలో ఒక గంటకు పైగా సమావేశమై ఒరిస్సా, ఆంధ్రప్రదేశ్, బీహార్‌లలో జరిగే ఉప ఎన్నికలలో పోటీచేసే అధికారకాంగ్రెసు అభ్యర్థులను నిర్ణయించింది.

ఉండి శాసనసభ నియోజకవర్గం నుంచి శ్రీమతి కె. అండాళమ్మను నిర్ణయించింది.

శాసనసభ్యురాలుగా వుండూ మరణించిన ఎం. ఎల్. ఎ. సతీమణి శ్రీమతి అండాళమ్మ.

ఆమెకు ప్రత్యామ్నాయంగా శ్రీ గోకరాజు రంగరాజును నిర్ణయించారు.

నిలకడలు అడిగిన ప్రశ్నలకు పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. డి. శర్మ సమాధానం చెబుతూ తమ పార్టీ యూనిట్ లేదా హరియూనిట్ అభ్యర్థిని సమర్థించవచ్చునని అన్నారు.

అధికార కాంగ్రెసు నాయకత్వం వహించిన బీహార్ మిశ్రమ మంత్రివర్గంలో ఆ రెండు పార్టీలు కూడా వున్నాయి.

హైదరాబాద్‌లో టెలిఫోన్స్ సౌకర్యాలు

జిల్లా మేనేజర్ రాయ్‌చౌదరి వివరణ

("ఆంధ్రజ్యోతి" పత్రికివిధి)

హైదరాబాద్, నవంబర్ 16 — టెలి కమ్యూనికేషన్ పరిశ్రమలు. టెలిఫోన్ కొరతగావున్నా, టెలిఫోనులు కావలసినవారికి వెంటనే వస్తలుగుపరుచుటకు ఇక్కడ ఉన్నవని, దేశంలో కెల్లా హైదరాబాద్ నగరం వెయిటింగ్ లిస్టు చాలా తక్కువగా వున్నదని టెలిఫోన్సు జిల్లా మేనేజరు శ్రీ పి. కె. రాయ్‌చౌదరి నేడిక్కడి తెలియజేశారు.

అంతే కాకుండా టెలిఫోన్సు పంపిణీ కార్యక్రమంలో అయన ఒక విలేకరుల సమావేశంలో ప్రసంగిస్తూ, హైదరాబాద్ టెలిఫోన్స్ వ్యవస్థ క్రమాభివృద్ధి అవ్వవలసివస్తే పారిశ్రామికవాడకి సిద్ధంగా వున్నదని అన్నారు.

బార్మిలర్, గోల్కొండ ప్రాంతాలలో భారీ ఎక్స్ఛేంజీలను నెలకొల్పడానికి స్థలాలను పేకరిస్తున్నట్టు శ్రీ రాయ్ చౌదరి పేర్కొన్నారు.

పనకనగిరి, సైఫాబాద్ ప్రాంతాలలో రెండు భవనాలను నిర్మిస్తున్నట్టు అక్కడి అధునాతనమైన క్రాస్‌బారి ఎక్స్ఛేంజీలను నెలకొల్పనున్నట్టు మేనేజరు తెలియజేశారు.

ముషీరాబాద్‌లో భవన నిర్మాణం పూర్తి అయినవని అయిన పేర్కొన్నారు.

ముద్రాసు, బొంబాయి ఢిల్లీలలో ట్రంక్ ఆటోమాటిక్ ఎక్స్ఛేంజీలు పనిచేయడం ప్రారంభించబడినవి అ నగరాలు ఒక దానితో మరొకటి 'ఇంటర్ లింక్' అయినవయిని శ్రీ చౌదరి తెలియజేశారు.

సికింద్రాబాద్‌లోని టెలిఫోను ఆపరేటరీ కొయంబత్తూరి, ముద్రాస్, బెంగుళూరుపూనా బొంబాయి, అహమ్మదాబాద్, సూరత్ హుబ్లి న్యూఢిల్లీ, కలకత్తా ఆగ్రా, ఎర్రడీపురీ, ఇందౌర్ నగరాలలోగల టెలిఫోనులను నేరుగా డయల్ చేయగల ఎర్పాట్లు వున్నాయి ఈ పద్ధతిలోనే ఈ అర్థిక సంవత్సరంలో అదనంగా 15 కేంద్రాలను వస్తింపచేయగలమని జిల్లా మేనేజరు ప్రకటించారు.

సైఫాబాద్‌లో పెక్కు అంతస్థులగల భవన నిర్మాణం పూర్తికానున్నదని. అందులో ఎర్పాటుచేసే ట్రంక్ ఆటోమాటిక్ ఎక్స్ఛేంజీలోని అన్నినగరాలలోగల టెలిఫోనులను డయల్ చేయడానికి వీలవుతుందని అన్నారు.

దివిసీమ అభివృద్ధికి ప్రభుత్వ ప్రోత్సాహం

నాగాయలంకలో మెరైన్‌బ్లాక్‌కుప్రారంభోత్సవం చేస్తూ రాష్ట్రమంత్రి తోట రామస్వామి హామీ

("ఆంధ్రజ్యోతి" పత్రికివిధి)

బందరు, నవంబరు 16 — దివిసీమ అభివృద్ధికి బృహత్తర ప్రణాళిక అమలుజరపడానికి మంత్రులు శ్రీ తోట రామస్వామి, శ్రీ దాసరి పెరుమాళ్లు హామీ ఇచ్చారు వెనుకబడిన ప్రాంతాలు, ప్రజలు అభివృద్ధి చెందకపోతే ప్రజా విప్లవం రాగలదని, అది రాకముందే కార్యక్రమాలు అమలుజరపాలని శ్రీ రామస్వామి హితవు చెప్పారు.

బలవర్ధక పోషక ఆహార పథకం క్రింద నాగాయలంకలో కృష్ణానది ఒడ్డున ఎర్పాటు చేసిన మెరైన్ బ్లాకు స్థూపమును ఆంధ్రప్రదేశ్ సహకారయితీ రాజ్యశాఖ మంత్రి శ్రీ తోట రామస్వామి ఆవిష్కరించారు.

కృష్ణానది ఒడ్డున ప్రహ్మాండంగా ఎర్పాటుచేసిన బహిరంగ సభలో మంత్రులు అలా హామీ ఇచ్చారు.

ఈ సందర్భంగా ఎర్పాటుచేసిన బహిరంగ సభకు ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి శ్రీ దాసరి పెరుమాళ్ళు అధ్యక్షత వహించారు.

తొలుత అవనిగడ్డ నియోజకవర్గ సమితి అధ్యక్షుడు శ్రీ మండలి వెంకటకృష్ణారావు స్వాగతం చెబుతూ, సముద్రతీర ప్రాంతం అవడంవల్ల అవనిగడ్డ సమితిని "మెరైన్ బ్లాకు"గా ప్రభుత్వం గుర్తించినదని. ఈ పథకం క్రింద 16 వేల నైలాన్ బోటులు, తదితర పరికరములలో అరు లక్షల రూపాయల ఖర్చుతో ఈ పథకం ప్రారంభించబడుతున్నదని శ్రీ మండలి వెంకటకృష్ణారావు తెలిపారు.

ప్రస్తుతం ఈ పథకంక్రింద 25 బోటులు పని చేస్తున్నాయని. ఇంకా ఈ పథకం క్రింద పెద్దపెద్ద బోటు ఎనిమిది ఇవ్వబోతున్నారని, అయితే, ఈ బోటు ఆటుకుతున్న బోటులు పనికిరానివి. డి.సి.సి. పిషింగ్ హార్బరుగా ఈ ప్రాంతాన్ని గుర్తించి అభివృద్ధిపరచాలని అయన కోరారు. చేపలపట్టే వారిని గ్రామాలలోనికి తీసుకువెళ్ళడానికి రహదారి సౌకర్యాలు లేవని, ఒక సాంకేతిక నిపుణుని యిక్కడి ఏర్పాటుచేస్తే మన పథకం, తదితర పనులు గిరి చిడిపోకి వెంటనే బాగుచేయగలరని అన్నారు.

మత్స్య పరిశ్రమ అభివృద్ధి ఇక్కడి ఆశించినంతగా జరగాలని కృష్ణానది సముద్రంలో కలిసే ప్రదేశం కావడంవల్ల చేపలు విరివిగా లభించగలవని శ్రీ మండలి వెంకట కృష్ణారావు అన్నారు. ప్రభుత్వం నాగాయలంక ప్రాంతాన్ని గుర్తించి మత్స్య పరిశ్రమను అభివృద్ధి చేయాలని కోరారు.

ఇక్కడనుంచి పెద్దచేపలు, రొయ్యలు విదేశాలకు, యితర రాష్ట్రాలకు ఎగుమతి చేస్తున్నారని. ఈ ప్రాంతం మత్స్య పారిశ్రామిక గ్రామాలకు మంచిపేరు సౌకర్యం ఏర్పాటుచేయాలని కూడా ప్రభుత్వాన్ని కోరారు.

శ్రీ దాసరి పెరుమాళు ప్రసంగం

సభకు అధ్యక్షత వహించిన రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి శ్రీ దాసరి పెరుమాళ్ళు ప్రసంగిస్తూ, బలవర్ధక పోషక ఆహార పథకంక్రింద సముద్రంలో చేపలు పట్టే పథకంగా ఈ ప్రాంతం అభివృద్ధి చెందడం అవసరం. మత్స్యపారిశ్రామికులు అధికంగా, సాంఘికంగా పల్లెలో వెనుకబడి వున్నారు. ప్రభుత్వం మత్స్యపారిశ్రామికులను అందరితోపాటు అభివృద్ధికి తీసుకురావాలని కృషి చేస్తున్నదని అన్నారు.

పల్లెకాపులకు ఇంధిన స్థలాలు అక్షరాలు 25 వేల పట్టాలు గోదావరి జిల్లాలో ఇచ్చారు. అలాగే ఈ ప్రాంతం మత్స్య పారిశ్రామికులు కుటుంబాలన్నిటికి ఇదివరకు అభివృద్ధి పనులతో పాటు అభివృద్ధికి ప్రభుత్వం ఇంకా అనేక ఎత్తుకాలు అవసరమవుతున్నదని అవనిగడ్డ సమితిలో అమలుజరపవలసిన్నదని మంత్రి శ్రీ పెరుమాళ్ళు చెప్పారు.

అవనిగడ్డ సంఘ సమితి తరపున ఉపాధ్యక్షుడు శ్రీ కోట కేశవ పెరుమాళ్ళు, నాగాయలంక గ్రామ సర్పంచ్ శ్రీ తుమ్మల రుక్మాంగయ్య, దివిసీమ మత్స్య పారిశ్రామిక సంఘం అధ్యక్షుడు శ్రీ పెదకాకాని వీర రాఘవయ్యగార్లు మంత్రులకు పనితనాలు సమర్పించారు.

సమితి బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసరు శ్రీ ఎ. జయరామారావు సమితి సాధించిన ప్రగతిని వివరించే వివిధకను సమర్పించారు.

అప్లయిడ్ న్యూట్రిషన్ ప్రాజెక్టు ఆఫీసరు శ్రీ వీరాస్వామి ప్రసంగిస్తూరాష్ట్రంలో 700 మైళ్ల వున్న సముద్ర తీరంలో నాంకేతిక యుబ్బందులవల్ల ఆశించిన అభివృద్ధిచేయలేకపోయామన్నారు.

ఈ ప్రాంతంలో మత్స్య పారిశ్రామిక అభివృద్ధికి అనేక పథకాలు అమోదించబడినవి శ్రీ మండలి వెంకట కృష్ణారావు అమలు జరుపుతున్నారని అన్నారు

కానసభ్యుడు శ్రీ మల్లగుడ్ శివరామప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వం మెరైన్ బ్లాకుగా గుర్తించి అమలు జరుపుతున్నందుకు ప్రభుత్వాన్ని అభినందించారు.

చేపల విక్రయాలకు దివిసీమలో కనీస గిడ్డంగులను ఎర్పాటు చేయవలసిందిగా కోరారు. దివిసీమలో మత్స్య పరిశ్రమ అభివృద్ధి ప్రపంచ దేశాలకు ఉపకరించగలదన్నారు.

ఇంకా శ్రీయుతులు ఎస్వీ సుబ్రహ్మణ్యం, ఘంటా కృష్ణమూర్తి, కపిమూరి బోడేశ్వరరావుగార్లు దివిసీమ అభివృద్ధి పథకాలను ప్రశంసిస్తూ ప్రసంగించారు.

శ్రీ తోట రామస్వామి ప్రసంగం

"మెరైన్ బ్లాక్‌కు ప్రాంతోత్సవం చేస్తూ రాష్ట్ర మంత్రి శ్రీ తోట రామస్వామి ప్రసంగిస్తూ నదులు సముద్రంలో కలిసే ప్రదేశంలో చేపలు అధికంగా లభ్యం కాగలవని. సాధన సంపత్తి లేకపోవడం వల్ల మత్స్యపారిశ్రామికులు కష్టాలు అనుభవిస్తున్నారని, చేపలు ఎక్కడివున్నవో తెలుసుకునేందుకు విదేశాలలో ఎలక్ట్రానిక్ రాడార్ వుంటుందని. అంత అభివృద్ధి మనం చెందకపోయినా సముద్రంలో ఏ ప్రాంతంలో ఎంతం చేప లభిస్తాయో మన వారు సర్వేచేస్తున్నారని చెప్పారు.

95 శాతం దేశంలో చేపలు అహారంగా తీసుకుంటున్నారని, బలవర్ధక పోషక ఆహార పథకంక్రింద రాష్ట్రంలో 61 మిలియనులు ఎన్నిక చేసుకున్నామని, ప్రసంగ దేశాలు అడిగిన రూపాయలు ఈ పథకం క్రింద మనకు ఇస్తున్నాయని అన్నారు.

ప్రతి ఇంటికి కాయగూర విత్తనాలు ఉచితంగా సమీకరణ ఎప్పుడు ఇవ్వాలని సూచించారు.

ప్రజలలో ఉత్సాహం లేకపోతే ఎన్ని ప్రణాళికలు పథకాలు రూపొందించినా ప్రయోజనంలేదని అన్నారు.

రాష్ట్రంలో 20 లక్షల ఎకరాలను పేదలకు పంచడం జరిగిందని శ్రీ తోట రామస్వామి చెప్పారు. "పేదలకు అనేక రకాలుగా తోడ్పడుతున్నాము. పేర్కొనిచెప్పకున్నా అనేక రెట్లు మేమే పేదలకు సహాయం చేస్తున్నామని శ్రీ రామస్వామి గట్టిగా చెప్పారు.

దివిసీమ బృహత్తర ప్రణాళిక ఏదో ఒక రూపంలో అమలుజరపడానికి కృషి చేయగలనని అయన హామీ ఇచ్చారు.

ప్రభుత్వం జరపోసిన కార్యక్రమాలు అమలుకు ప్రతి ఒక్కరు కృషిచేస్తే దేశ స్వరూప స్వభావాలు మారిపోగలవని మంత్రి శ్రీ తోట రామస్వామి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఉద్యోగాలలో 27 శాతం పేదకు ఇదీ వరాలకు ఇవ్వాలన్నారు.

అనంతరం వైద్యశిబిర నిర్వహణలు జరిగాయి.

మైసూరులో మద్రాసు విద్యార్థులపై దుండగుల దాడి

మైసూరు ప్రభుత్వ దృష్టికి తీసుకవెడతానని నెడుంజెళియన్ హామి

మద్రాస్, నవంబర్ 16 — మద్రాసులా కాలేజి విద్యార్థులు ఇటీవల మైసూరు చూడడానికి వెళ్ళినప్పుడు, అక్కడివున్న అల్లరిగుంపు వారిపై దాడి చేసిందని ఆరోపించారు.

దాదాపు 400 మంది విద్యార్థులు నేడు ఊరేగింపుగా సెక్రటేరియట్ వద్దకు నడిచి వెళ్ళి విద్యా మంత్రి శ్రీ నెడుంజెళియన్‌ను కలుసుకొని అయనకు ఫిర్యాదు చేశారు.

దుండగులు దామండీశ్వరి దేవాలయం వద్ద తమపై దాడి చేసి, బస్సులకు కట్టిన బ్యానర్లను చించివేసి బస్సులపై రాళ్ళు రువ్వారని విద్యార్థి ప్రతినిధులు అరోపించారు.

ఈ వివరములను మైసూరు ప్రభుత్వ దృష్టికి తాను తీసుకురాగలనని శ్రీ నెడుంజెళియన్ వారికి హామీ ఇచ్చారు.

విదేశ పర్యటన ముగించుకు వచ్చిన ఆంధ్ర మంత్రులు

ఢిల్లీ ఆంధ్ర సంఘం సన్మానం

న్యూఢిల్లీ, నవంబరు 16—రాష్ట్ర మంత్రులు శ్రీ కోటం సిద్ధారెడ్డి, శ్రీ ఎ. రామదేవరావు, శ్రీ వి. పుదుపోత్తమరెడ్డి, పరిశీలనగుడు విదేశాలలో 9 వారాలపాటు పర్యటించి ఇటీవల స్వదేశానికి చేరుకొన్న సందర్భంగా ఢిల్లీలోని ఆంధ్ర అసోసియేషన్, ఆంధ్రప్రదేశ్ ఇన్ఫర్మేషన్ సెంటరీ సంయుక్త ఆధ్వర్యాన ఒక సమావేశం ఏర్పాటు చేయబడింది.

ఆంధ్ర సంఘం అధ్యక్షుడు శ్రీ పి. ప్రభాకరరావు సమావేశానికి అధ్యక్షత వహించారు.

మంత్రులు విదేశ పర్యటన సందర్భంగా సంపాదించిన జ్ఞానం రాష్ట్రాభివృద్ధికి వినియోగ పడుతుందని పార్లమెంటు సభ్యుడు శ్రీ కోట పున్నయ్య అన్నారు

విదేశాలలో ఆ దేశగుణాన్ని అభివృద్ధి అక్కడి ఆదారవ్యవహారాలను గురించి తాము తెలుసుకోవడానికి ఈ పర్యటన తమకు ఎంతగానో దోహదం చేసింది. క్రమశిక్షణ, కష్టించి పనిచేయడంద్వారానే ఏ దేశమైనా అభివృద్ధి చెందుతుందని మంత్రులు చెప్పారు.

ఎలం విమానాశ్రయంవద్ద కేంద్ర ఇరిగేషన్ మంత్రి డాక్టర్ కె. ఎల్. రావు తదితర ఆంధ్ర పార్లమెంటు సభ్యులు మంత్రులకు స్వాగతం పలికారు.

తంతి - తపాల శాఖ

డివిజనల్ ఇంజనీరు టెలిగ్రాఫు, కోక్షియల్ కేబుల్ డివిజను ఎంపి అధీనము 10 సంవత్సరాల నందవటి, మనాల్‌టాంక్, హైదరాబాద్ 28 వద్ద నున్న కేబులు "as is where is" కండిషన్‌లో కొనుగోలు చేయుటకు పిలువేసిన టెండర్లు 27-11-1970 తేదీ మధ్యాహ్నం 1 గంట వరకు కోరబడుచున్నవి. టెండరు పత్రములు, పారములు రు. 6/-లు చెల్లించి పొందవచ్చును.

davp 711(77)/70

ముఖ్య ప్రకటన



AIR MARSHAL AGENTS (AJV) DELHI-31.

ప్రపంచంలోని 1971 మోడలు, కేవలం లక్షా యాభై మార్టిన్ ట్రాన్సిస్టరీ ఇవ్వడం నెలకు రు.10/-లు చొప్పున వాయిదాపై లభిస్తున్నవి. ధర రు. 260/-లకు తగ్గించబడినది. కొనుగోలుదారులు పూర్తి వివరాలు ఇంగ్లీషులో వ్రాయండి. తన్నువలు పార్సెలుద్వారా పంపబడును.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

రహదార్లు భవనముల శాఖ

చిట్ టెండరు నోటీసు

నెం. 25694 / D3-60 Dt. 9-11-70

పిలువేసిన టెండర్లు ఈ క్రింద తెలుపబడిన పనులకు మొదటి, రెండవ మరియు మూడవ అరగంటకి చెందిన రిజిష్టర్డ్ కంట్రాక్టర్ల వద్ద నుంచి శ్రీ కాకినాడ, రహదార్లు భవనముల శాఖ సూపరింటెండింగు ఇంజనీరువారి ఆఫీసునందు 22-12-70 తేదీ మధ్యాహ్నం 3.00 గంటలవరకు తీసుకొనబడును. మరియు అదేరోజున మధ్యాహ్నం 3.30 గంటలకు టెండర్లు తెరువబడును.

సం. నెం.	పని పేరు	ధరావతు సొమ్ము	ఎస్టిమేటెడ్ ఇంజనీరు సి.డబ్ల్యు.డి ఆర్ & బి	టెండరు షెడ్యూలు ఖరీదు అమ్ముకం పన్నుతో	కంట్రాక్టు కాలము
1.	విశాఖపట్నంవద్ద మద్రాసు-కలకత్తా రోడ్డు, పేవర్ హైవేను 5 డైవర్షన్ రోడ్డు కి. మీ 8.650 నుండి 13.000 వరకు మెటలింగు చేయుట మరియు కాపురోడ్డు చేయుటకు	రు. 11 200	విశాఖ పట్నం	రు. 51.50	12 నెలలు
2.	విశాఖపట్నంవద్ద మద్రాసు-కలకత్తా రోడ్డు, పేవర్ హైవేను 5 డైవర్షన్ రోడ్డు కి. మీ. 13.000 నుండి 18.500 వరకు మెటలింగు చేయుటకు మరియు కాపు రోడ్డు చేయుటకు	రు. 14,200	విశాఖ పట్నం	61.50	రోజు

పెండరు పారముల కొరకు దరఖాస్తులను సూపరింటెండింగు ఇంజనీరు సి. డబ్ల్యు. డి. (ఆర్ అండ్ బి, కాకినాడ సర్కిలు. కాకినాడవారికి పెండరు షెడ్యూలు ఖరీదు "All Other Remittances" ఎస్టిమేటెడ్ ఇంజనీరు ఆర్ అండ్ బి విశాఖపట్నం వారి ఎక్క

"లేనమ్మకు లేకపోగా ఉన్నమ్మకే వాయనం"

ధోరణి బ్యాంకులు వ్యవహరిస్తున్నాయని రాష్ట్ర ప్రతిపక్ష కాంగ్రెసు కార్యదర్శి విమర్శ

అమలాపురం, ముమ్మిడివరం తాలూకాల కాంగ్రెస్ సంస్థలకు కార్యవర్గాల ఎన్నిక

("ఆంధ్రజ్యోతి" విలేకరి) అమలాపురం నవంబరు 16—

బ్యాంకుల జాతీయకరణ రాజకీయ ప్రయోజనాలకే జరిగినట్టు రుజువవుతున్నదని, "లనమ్మకు లేకపోగా ఉన్నమ్మకే వాయనం" అనే ధోరణిలో అవి వ్యవహరిస్తున్నాయని మొన్న ఇక్కడ రాష్ట్ర ప్రతిపక్ష కాంగ్రెసు కార్యదర్శి శ్రీ సి. బాలిరెడ్డి విమర్శించారు.

పేదలకు రెండు వేల రూపాయలుకాని అంతకు తక్కువకాని రుణాలను కొనుక్కోవలసినంత బ్యాంకులు అప్పులు లభించడం లేదని కాని, పెద్ద పెద్ద దొస్తాములకు ప్రాంతర్లు కొనుక్కునేందుకు అప్పులు లభిస్తున్నాయని. పేదవారలకు ఈ బ్యాంకులు ఏమీ ఉపయోగకరంగా లేవని ఆయన అన్నాడు.

తూర్పుగోదావరి జిల్లా అమలాపురం, ముమ్మిడివరం తాలూకాలకు చెందిన ప్రతిపక్ష కాంగ్రెసు కార్యకర్తల సమావేశం ఇక్కడ జిల్లా కాంగ్రెసు ప్రెసిడెంటు శ్రీ మేలేటి సుబ్బరాజు అధ్యక్షతన జరిగినది.

సమావేశానికి రెండు తాలూకాల నుంచి ఆశ్చర్యకర సంఖ్యలో ఉత్సాహవంతులైన యువకులు స్వాతంత్ర్య సముపార్జనలో సర్వస్వం కోల్పోయిన సంస్థా కాంగ్రెసు అభిమానులైన కార్యకర్తలు. పెద్దలు పాల్గొన్నారు.

ప్రముఖ కార్యకర్త శ్రీ శ్రీపాద కరస్కందిమోరి స్వాగతం పలికారు.

రైతు ఎదిరికి ఇదివరకటికంటే ఇప్పుడు చాలా అధ్వాన్నమయినదని. సామాన్య రైతు అప్పులలో మునిగి వున్నాడని శ్రీ బాలిరెడ్డి తమ ప్రసంగంలో ఎత్తిచూపారు.

రాష్ట్ర కాంగ్రెసు కార్యదర్శి శ్రీ జి. వి. యస్. కొండయ్య ప్రసంగిస్తూ కాంగ్రెసులో పేర్కొడి దీపిక ప్రభావం వల్ల దేశ రాజకీయాలలో దాని ముఖ్యమయిన మార్పు రాబోతు చెప్పారు.

రాష్ట్ర కాంగ్రెసు కార్యదర్శి శ్రీ ఎం. వి. ముత్యాలరావు మాట్లాడుతూ కాంగ్రెసు కార్యకర్తలు సమంగటలమైన శక్తిగా ఏర్పడి ప్రజలకు తిక్కుకలకోకాని దేశంను కొనుక్కోవలసినంత బ్యాంకులు అప్పులు లభించడం లేదని కాని, పెద్ద పెద్ద దొస్తాములకు ప్రాంతర్లు కొనుక్కునేందుకు అప్పులు లభిస్తున్నాయని. పేదవారలకు ఈ బ్యాంకులు ఏమీ ఉపయోగకరంగా లేవని ఆయన అన్నాడు.

అమలాపురం ముమ్మిడివరం తాలూకా కాంగ్రెసు కమిటీల ఎన్నికలు జరిగాయి ఈ కింద్దివారు ఎన్నికయారు:

అమలాపురం కాంగ్రెసు కమిటీ: శ్రీ నడింపల్లి రామరాజు. అధ్యక్షులు. శ్రీ చికిలే గంగిశెట్టి. ఉపాధ్యక్షులు. శ్రీ రూపాకుల భీమశంకరం. ప్రధాన కార్యదర్శి శ్రీ తోట భూపు బురిరామరాజు, శ్రీ పాలగుమ్మి శ్రీనివాసరావు. కార్యదర్శులు. శ్రీ రుద్రరాజు అప్పారావు రామరాజు. కోశాధికారి

ముమ్మిడివరం తాలూకా కమిటీ: శ్రీ బుడాసు బుద్ధిరాజు అధ్యక్షులు. శ్రీ గంగమళ్ళ సుబ్బయ్య, శ్రీ పి. హెచ్. అచ్యుత రామరాజు కార్యదర్శులు. శ్రీ ధాళ్ల బాల సూర్యనారాయణరాజు కోశాధికారి

విజయవాడలో నాటక ప్రదర్శన

శ్రీ నటరాజ కళామండలి ఆధ్వర్యాన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

విజయవాడ నవంబరు 16— శ్రీ నటరాజ కళామండలి ఆధ్వర్యాన స్థానిక వెలిదండ్ల హనుమంతరాయ గ్రంథాలయంలో ఆంధ్ర ఎడేక్ నాట్యసంఘం సిల్వరీ జుబిలీ (హైదరాబాదు) వారు "మహమ్మద్ బిన్ తుగ్లక్" నాటకాన్ని ప్రదర్శించారు.

శ్రీ చో తమిళ మాతృకకు శ్రీపతి మంచికంటి సంస్కృతి అనువాదం చేశారు.

ఆధునిక సమాజ స్వరూపాన్ని పెట్టి కళ్ళకు కట్టినట్టు శ్రీ ఎం. అ. కృష్ణ దర్శకత్వంలో శ్రీ మంచికంటి సత్యనారాయణ ప్రభృతులు ప్రదర్శించారు.

దాదాపు 2-40 గంటల పాటు ఏమాత్రం సడుగు తెలుకుండా నాటకాన్ని రక్తకట్టించడంలో నటీనటులు కృతకృత్యులయారు.

ముఖ్యంగా తుగ్లక్‌గా శ్రీ సత్యనారాయణ, తుగ్లక్ అనుచరుడుగా శ్రీ రామగోపాల్ నటన మిక్కిలి ప్రతిభావంతంగా వున్నది.

తమిళం నుంచి స్వీకరించినవవరం లేకుండా తెలుగులోనే స్వతంత్రంగా ఇటువంటి ప్రయోగాత్మక నాటకాలు వస్తే ఎంతో బాగుంటుందని నాటకం చూసిన పలువురు అభిప్రాయం వెలిబుచ్చారు

పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమం

రాయలసీమ నుంచి ప్రారంభమవుతుందని రెవిన్యూ మంత్రి వెల్లడి

కాకినాడ నవంబరు 16—రాష్ట్ర రెవిన్యూ మంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డి ఈ నెల తొమ్మిదవ తేదీ రాత్రి పిఠాపురం తాలూకా గొల్లప్రోలులో జరిగిన రైతుల సభలో మాట్లాడుతూ భూముల పట్టాదార్లకు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని మొదట అనంతపురం, కడప, కర్నూలు జిల్లాలలో అమలుజరుపుతారని తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా పంపిణీ చేస్తారని చెప్పారు.

వ్యవసాయ పరిశ్రమలు అభివృద్ధి చెందడానికి ఎన్నో అవకాశాలు వున్నాయని అయన అన్నారు గొల్లప్రోలు మిర్చి పండే ప్రాంతంగా పేరుపొందినదని. ఈ ప్రాంతంలో పండే మిర్చి పంటను దాని పరిశ్రమ వస్తువులను ఇతర ప్రాంతాలకు ఎగుమతి చేయవచ్చునని. మిరపకాయల నుంచి నూనె తయారుచేసే కార్యక్రమాన్ని ఇక్కడివారు చేపట్టవచ్చునని రెవిన్యూ మంత్రి సూచించారు. పసిడి మార్కెట్లో మిర్చికి మంచి గిరాకి వున్నదని అయన చెప్పారు

ఏలేరు రిజర్వాయర్ కోసం మాజీ శాసన సభ్యుడు పర్లేటి దుర్గవేట గోపాలరావు చేసిన కృషిని రెవిన్యూ మంత్రి ప్రశంసించి ఈ రిజర్వాయర్ పనికాన్ని ప్రభుత్వం ఆమోదించినప్పటికి కేంద్ర ప్రభుత్వం దానిని ఎరిగిపిస్తున్న కారణాన అది కార్యరూపం దాల్చలేదన్నారు

తరువాత రాష్ట్ర దేవాదాయ దిగ్మాదాయ సంస్థల శాఖ మంత్రి శ్రీ రుద్రరాజు రామలింగరాజు మాట్లాడుతూ ధర్మ ప్రతిష్ఠానం పథకాన్ని పల్లెలచేయాలన్న ప్రతిపాదన ప్రభుత్వం ఎరిగివున్నదని ప్రజలలో ధర్మ ప్రబోధం చేయడానికి ప్రచారకులను నియమించడం జరుగుతుందని చెప్పారు గ్రామంలోని దేవాలయాల పునరుద్ధరణకు అవసరమైన నిధులు మంజూరు అవుతాయని అయన హామీ ఇచ్చారు.

మంత్రి వర్గశాఖల శాఖామంత్రి శ్రీ ఎస్. ఆర్. ఎస్. అప్పలనాయుడు ప్రసంగిస్తూ గోదావరి జిల్లాలను పరిశ్రమలకు మళ్ళించే ప్రతిపాదన ప్రభుత్వ ఎరిగిలోనే వున్నదన్నారు. సమాజంలో వెనుకబడిన వర్గాల జీవన పరిస్థితులు మెరుగుపరచడానికి ప్రభుత్వం అమలుపరుస్తున్న వివిధ పథకాలను గురించి వివరించారు.

రంగారావు మెడికల్ కాలేజి ప్రాంతక సంఘ అధ్యక్షులు శ్రీ పి. వి. సి. రాజు శ్రీ ఆ. వెంకయ్యలు ప్రసంగించారు.

తొలత గొల్లప్రోలు గ్రామ సర్పంచ్ శ్రీ పి. సూర్యారావు అందరికి స్వాగతం చెప్పారు శాసనసభ్యుడు శ్రీ పర్లేటి సూర్యనారాయణమూర్తి వందనసమర్పణ చేశారు

'ఆశువు, సమయ ప్రాగల్భ్యంవారిసొమ్ము'

కాకినాడ సభలో తిరుపతి వేంకట కవులకు నివాళులు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

కాకినాడ, నవంబరు 16—"తిరుపతి వేంకట కవులు నాటకోచితమయిన పద్యాలను రసవంతంగా రచించారు. వారు సంస్కృతి నాటకాలను అనువదించినప్పుడు బాడా భావం చెడిపోయలేదు. ఆశువు, సమయ ప్రాగల్భ్యం వారి సొమ్ము" అని ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆంధ్ర కార్యాధ్యక్షులు డాక్టరు దివాకర్ల వేంకటావధాని ఆంధ్ర ప్రదేశ్ సాహిత్య అకాడెమి-హైదరాబాద్ వారి ఆధ్వర్యాన మొన్న ఇక్కడి రంగరాజన మందిరంలో జరిగిన సభలో అభిభాషించారు.

సభకు ఏ. ఆర్. గవర్నమెంటు కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ అయ్యంకి వేంకటరమణయ్య రావు అధ్యక్షత వహిస్తూ "మహాకవులు ఇమ్మించిన సలాలు సందర్శించిన ప్రదేశాలు తీర్థయాత్రాస్థానములు. మహాకవుల సమాధులు మహా సమావేశాల స్థానం" అని అభివర్ణించారు.

సాహితీ సమాఖ్య కార్యదర్శి శ్రీ జ్ఞానానంద కవి తొలుత స్వాగతం పలుకుతూ తెలుగువారి ఇంటింటను కవితను మొలిపించిన తిరుపతి వేంకటకవుల ప్రసన్న కవితా రీతులను వివరించారు.

శ్రీ బుడాసు వెంకటేశ్వర్లు తిరుపతి వేంకటకవుల మైత్రి వాగ్గేయకారులను తమ ప్రారంభోపన్యాసంలో పేర్కొన్నారు.

జూనియర్ కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ చళ్ళపల్లి సీతారామమూర్తి తిరుపతి వేంకట కవులు కవిత్వానికై పుటి కవిత్వంలో సంచరించి, కవిత్వంకోసమే మరణించారన్నారు.

శ్రీమాన్ కళాభవ్యం అప్పలాచార్యులు గాంధీ స్వరాజ్యం తెచ్చి ప్రజలకు ఇచ్చినట్టే తిరుపతి వేంకట కవులు కవితను తెలుగు వారికి ఇచ్చారన్నారు.

శ్రీ ఎన్. వేంకటస్వామి నాయుడు వారు ప్రాచీన నవీన కవితకు వారధివంటి వారని, ప్రాచీన కవితకు భిన్నభాష్యం, నవీన కవితకు నాందీవాచకం వలికారని అభిభాషించారు.

శ్రీ ఆర్. ఏకాంబరాచార్యులు రాజాస్థానాలలోవున్న కవితను ప్రజలకు తీసికొని వచ్చిన కీర్తి తిరుపతి వేంకట కవులదేనని, అవధాన విద్య ఇక్కడ కవితో ప్రారంభమయినదని చెప్పారు.

పద్మశ్రీ పోమంచి సూర్యనారాయణశర్మ, ఇంతులూరి సుబ్బరాజు, పోమంచి అనంత ఎర్రమరాజు, నిమ్మగడ్డ శివప్రసాద్ తిరుపతి వేంకట కవుల గురించి ప్రసంగించి పద్యాలను పఠించారు.

శ్రీ సి. హ. కృష్ణారావు వందన వాచకంతో సభ ముగిసినది.

విశాఖ పట్టణానికి "సిటీ పోలీసు" విధానం

అవసరమని జిల్లా పోలీస్ క్లబ్ ప్రారంభోత్సవ సభలో ఐ. జి. పి. శ్రీ ఆత్మాజయరాం సూచన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) విశాఖపట్టణం, నవంబరు 16—

విశాఖపట్టణం అభివృద్ధి చెందుతున్నదని, కాబట్టి దానికి "సిటీ పోలీసు" విధానం అవసరమని ఆంధ్రప్రదేశ్ పోలీస్ ఇన్స్పెక్టర్ జనరల్ శ్రీ ఆత్మా జయరాం అన్నారు.

పోలీసు ఆఫీసుకు నివాస వసతి కల్పించడానికి లక్ష రూపాయల అప్పుతో సూర్యాబాగ్‌వద్ద నిర్మించిన విశాఖజిల్లా పోలీస్ క్లబ్‌ను విప్పి అయన ప్రారంభోత్సవం చేశారు.

పోలీసు బలగాలకు కనీస గృహవసతి కల్పించాలని. హైదరాబాద్, విశాఖపట్టణం, విజయవాడ: కర్నూలు వంటి పట్టణాలలో పోలీసువారికి మంచి గృహవసతి లభ్యం కావడం కష్టసాధ్యంగా వుందని అయన అన్నాడు.

కోవర్టెడ్ హౌసింగ్ సొసైటీలను పోలీసువారు కలిగియున్నారని. విశాఖపట్టణంలో గృహ సమస్య తీవ్రంగా వుందని ప్రజల సహాయ సహకారాలతో పోలీసువారు ఈ భవనం నిర్మించుకోగలిగారని అయన చెప్పారు.

సామాజిక సంక్షేమం నిమిత్తం పోలీసు బలగాలు ఎప్పుడిలాయని, ప్రజా సహకారం లేకుండా స్వల్పమైన పోలీసు బలగం తన పనిని నిర్వహించడం కష్టసాధ్యమని అయన తెలియజేశారు.

వేరు వేరుగా కొన్ని గ్రూపులు శాంతి భద్రతలను నలా చేస్తున్నాయని. ప్రస్తుత సామాజిక వ్యవస్థలో పోలీసువారు తమ కర్తవ్యాలను నిర్వర్తించడం కష్టంగా తయారైందని అయన పేర్కొన్నారు.

ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన హిందూస్థాన్ షిప్ యార్డ్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ యస్. రాజకృష్ణమూర్తి ప్రసంగిస్తూ, పోలీసులకు సన్మానాలు చేశారు. గృహవసతి పోలీసుల పిల్లలకు ఉద్యోగాలు యిస్తాడి కనీస సౌకర్యాలు కలుగజేయడం వల్ల వారు తమ పనులను ఏకాగ్రతతో నిర్వర్తించగలరని అన్నారు

1902 లో అఖిలభారత పోలీస్ కమీషన్ నియమించబడింది. ఈ 68 సంవత్సరాలలో దేశంలో ఎన్నో మార్పులు కలిగాయని, కాబట్టి కొత్తగా మరొక కమీషన్ వేయవలసిన అవసరమున్నదని అయన సూచించారు కల్లా పోలీసు సూపరింటెండెంట్ శ్రీ కె. శరణ్యన్ తూర్పు రేంజి డి. ఐ. జి. శ్రీ పి. వి. జి. కృష్ణమాచార్యులు. ఈ భవనం త్వరితంగా నిర్మించడానికి చేసిన కృషిని శ్రీ టి. ప్రకటించారు

ఈ సందర్భంగా ఒక సూపెనీర్‌ను డి. ఐ. జి (సి. ఐ. డి) శ్రీ ఎం. వి. నారాయణరావు విడుదల చేశారు.

ఈ సూపెనీర్‌కు అడ్వర్టైజ్‌మెంటు యివ్వడం ద్వారా భవన నిర్మాణానికి అవసరమైన ధనం దాదాపు సంపాదించబడింది.

పోలీస్ క్లబ్ బేడమిన ప్రదర్శనల ఆర్కెస్ట్రా సంఘాన్ని శ్రీ నారాయణరావు అభినందించారు. మాజీ రాష్ట్ర గవర్నర్ శ్రీ కె. ఎస్. దత్ సభికులకు స్వాగతం పలికారు

కమిటీ కోశాధికారి శ్రీ కె. రామకృష్ణారావు ఆదాయ వ్యయాలను చదివి వినిపించారు. కల్లా పోలీస్ చైర్మన్ శ్రీ ఎస్. సీతారామరాజు విశాఖపట్టణంపట్టి ప్రదేశంలో యిటువంటి భవనం అవసరమని, శ్రీ శరణ్యన్

కాకినాడలో ముగ్గురు రాష్ట్ర మంత్రులకు పౌర సన్మానం

కాకినాడ, నవంబరు 16—రాష్ట్ర మంత్రులు సర్వశ్రీ పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి, రుద్రరాజు రామలింగరాజు, ఎస్. ఆర్. ఎ. ఎస్. అప్పల నాయుడుగారలు తమ పదవి తొమ్మిదవ తేదీన ఇక్కడ పౌర సన్మానం జరిగింది. మునిసిపల్ చైర్మన్ శ్రీ పి. వెంకట రమణమూర్తి రెవిన్యూ మంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డికి మునిసిపాలిటీ తరపున సన్మానపత్రం సమర్పిస్తూ కాకినాడ మునిసిపాలిటీకి ప్రభుత్వంనుంచి ఆర్థిక సహాయం అందేటట్టు చూడవలసిందని కోరాడు.

మంత్రి శ్రీ ఆర్. రామలింగరాజుకు సమర్పించిన సన్మానపత్రంలో మెయిన్ రైల్వే లైను కాకినాడమీదుగా మళ్ళించేటట్టు చూడవలసిందని. పేరాజతోట లెవెల్ క్రాసింగ్ వద్ద ఒవరు బిడ్డిని రైల్వే అధికారులు కోల్పోయేటట్టు వారికి నష్టపరిహారం చెల్లించవలసిందని, ఇక్కడ కల్యాణ మండపాన్ని నిర్మించాలని, సముద్రరేవును అభివృద్ధిచేయాలని విజ్ఞప్తి చేశారు.

మంత్రి శ్రీ అప్పలనాయుడుకు సమర్పించిన సన్మాన పత్రంలో సముద్రతీరంలో పెద్ద వారి కాలనీలకు రోడ్డు సౌకర్యం కల్పించాలని కోరారు.

మంత్రి శ్రీ తిమ్మారెడ్డి తమకు సమర్పించిన సన్మానపత్రాలకు జవాబు చెబుతూ మునిసిపాలిటీలు తమ అప్పులను తగ్గించుకొని తద్వారా ఆర్థిక వనరులను పెంచుకోవడానికి ప్రయత్నించాలని సూచించాడు. పట్టణ అభివృద్ధికి కృషి చేయాలని కొప్పి అల్లకు అయిన విజ్ఞప్తి చేశారు.

ఇక్కడ రాజమండ్రిలో కల్యాణ మండపాలు ఎర్పాటు అవుతాయని మంత్రి శ్రీ రామలింగరాజు అన్నాడు. కాకినాడ రేవు అభివృద్ధికి ప్రభుత్వం ద్వారా కృషి జరుగుతున్నదని అయన చెప్పాడు. మునిసిపల్ వైస్ చైర్మన్ శ్రీ పి. రామచంద్రరావు సందర్భానుసారంగా సమర్పణ చేశారు.

1972-73 లో ఆంధ్రదేశంలోని అన్ని గ్రామాలలో మంచినీటి సరఫరా పథకాలను అమలు పరచే నిమిత్తం వాటర్ బోర్డును ఎర్పాటు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించినట్లు కోరుతూ తీర్మానం.

1972-73 లో ఆంధ్రదేశంలోని అన్ని గ్రామాలలో మంచినీటి సరఫరా పథకాలను అమలు పరచే నిమిత్తం వాటర్ బోర్డును ఎర్పాటు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించినట్లు కోరుతూ తీర్మానం.

పొడగట్టుపల్లిలో పండితుని కాలధర్మం

అమలాపురం నవంబర్ 16— "గణిత ప్రక్రియ సార్వభౌమ" "దైవజ్ఞమార్తణ" శ్రీ పిఠాపుర్తి సుబ్రహ్మణ్యశాస్త్రి సోమవారం తెల్లవారుజామున పొడగట్టుపల్లిలో తమ స్వగృహమందు కాలధర్మం చెందారు.

అయన విజయనగరం మహారాజావారి ఆస్థాన పండితులుగా పనిచేశారు.

తమ తండ్రిగారితో కలసి పంచాంగం చేస్తూ అది దగ్గరగా అయన ఎంచాంగాలను రచిస్తున్నారు.

అయనకు భార్య ఇద్దరు కుమారులు. నలుగురు కుమార్తెలు. 12 మంది మనుమలు 11 మంది మనుమరాండ్రు, 12 మంది మునిమనుమలు తొమ్మిదుగురు మునిమనుమరాండ్రు వున్నారు.

ఆకాశవాణి

బుధవారం నవంబర్ 18

విజయవాడ

(357 మీ (840 కిలోహెర్జ్)

ఉ॥ 6.00 వందేమాతరం, 6.10 భక్తి సంగీతం, 6.40 ఆంగ్లంలో వార్తలు, 6.45 సూక్తిముక్తావళి, 6.50 పొలంపనులు, 7.00 తెలుగులో వార్తలు, 7.15 హైదరాబాద్ పలకలు, 8.15 ఆంగ్లంలో వార్తలు, 8.30 హైదరాబాద్ పలకలు 9.00 ప్రసారసమాప్తి, మ॥ 12.05 చిత్రతరంగిణి, 12.30 కార్మికుల కార్యక్రమం, 1.00 మహిళా సమాజం, 1.30 ఆంగ్లంలో వార్తలు, 1.40 వనితాసంగీతం, 1.50 తెలుగులో వార్తలు, సా॥ 5.30 శ్రీకిష్ణ కుమారి 5.55 నాటిక ప్రకటనలు, 6.00 ఆంగ్లంలో వార్తలు, 6.05 ప్రాంతీయ వార్తలు, 6.15 లలితసంగీతం. 6.25 వ్యవసాయదారులకు వారా ప్రసారం, 6.30 జానపదగేయాలు. 7.45 వెలుగుబాట 7.00 తెలుగులో వార్తలు. 7.15 పంట సీమలు, 7.45 యువభారతి, 8.00 ఆంగ్లంలో వార్తలు. 9.45 లలితసంగీతం, 10.30 జన గణ మన. ప్రసారసమాప్తి

హైదరాబాద్—ఎ

405.4 మీ (740 కిలోహెర్జ్)

ఉ॥ 6.25 వందేమాతరం. 6.30 భక్తి సంగీతం, 7.00 తెలుగులో వార్తలు. 7.15 సంగీతాన్నారధరావు. 7.40 శ్రద్ధపకనం, 8.15 ఆంగ్లంలో వార్తలు, 8.30 మందాల జ్వాధరావు. 12.05 చిత్రసీమ, 12.20 హిందీ పాఠం 12.30 కార్మికుల కార్యక్రమం. 1.00 మహిళా సమాజం. 1.30 ఆంగ్లంలో వార్తలు. 1.40 చిత్రసీమ. 1.50 తెలుగులో వార్తలు. సా॥ 5.55 ప్రసారవిశేషాలు. 6.00 ఆంగ్లంలో వార్తలు. 6.05 ప్రాంతీయ వార్తలు. 6.25 వ్యవసాయదారులకు. 6.30 గ్రామసీమలు, 7.00 తెలుగులో వార్తలు. 7.15 కుటుంబ నియంత్రణపై కార్యక్రమం, 8.15 జానపద గేయాలు 8.30 వార్తాహారిణి. 8.45 లలితసంగీతం 9.00 ఆంగ్లంలో వార్తలు. 9.15 నడుస్తున్నచరిత్ర 9.45 చిత్రసీమ 10.00 నాగార్జునకొండ రిపోర్టులో యానకం 10.30 ఆంగ్లంలో వార్తలు 10.35 జనగణమన ప్రసారసమాప్తి.

హైదరాబాద్—బి

288 మీ (1060 కిలోహెర్జ్)

ఉ॥ 6.30 వందేమాతరం, 6.40 ఆంగ్లంలో వార్తలు, 6.45 సుగమసంగీతం 2.10 ఉర్దూలో వార్తలు, 2.20 విజయవిద్యాసుడు. 7.00 యువభారతి, 9.00 చిత్రపటే 9.30 ఉర్దూలో కార్యక్రమం, 10.30 జన గణమన ప్రసారసమాప్తి.

మద్రాసు—ఎ

416.7 మీ (720 కిలోహెర్జ్)

ఉ॥ 6.00 వందేమాతరం, మంగళధ్వని. 6.30 వేటి కార్యక్రమ వివరణ. 6.40 ఆంగ్లంలో వార్తలు, 6.45 సంగీతామృతం. 7.15 తమిళంలో వార్తలు, 7.30 వయోలిన్, వ్యాదనం, 8.45 వేణుగీత విడుపు. 9.15 గీతమంజరి, 10.30 మధురగీతం, 10.55 ఆంగ్లంలో వార్తలు. 12.30 వయోలిన్, మ॥ 1.00 స్త్రీలకు, 1.30 చిత్రగానం. 1.40 వాద్యగోష్ఠి సా॥ 5.30 కార్మికుల కార్యక్రమం. 6.45 చిత్రగానం 7.15 తమిళంలో వార్తలు, 7.35 వ్యవసాయదారులకు. 8.00 నాటిక, 8.30 కౌలిందరీ: కొత్త గేయాలు. 8.45 వాద్యసంగీతం. 8.55 ఈ మాసపు పాట, 9.00 ఆంగ్లంలో వార్తలు, 9.40 రూపకం. 10.00 చిత్రగానం. 11.00 జన గణమన. ప్రసారసమాప్తి.

మద్రాసు-బి

211.3 మీ (1420 కిలోహెర్జ్)

ఉ॥ 6.55 వందేమాతరం. మంగళధ్వని. 7.00 తెలుగులో వార్తలు, 7.15 సంగీతమంజరి. 8.15 ఆంగ్లంలో వార్తలు, మ॥ 1.30 ఆంగ్లంలో వార్తలు, 1.50 తెలుగులో వార్తలు. సా॥ 6.00 ఆంగ్లంలో వార్తలు 6.30 జటాతేర్పు నాటిక. 7.00 తెలుగులో వార్తలు, 7.15 ఇలయ భారతం, 8.4 హిందీలో వార్తలు 9.00 ఆంగ్లంలో వార్తలు 9.15 స్వాదలిటీ 10.30 ఆంగ్లంలో వార్తలు. 10.35 ప్రసారసమాప్తి.

విపణి వీధి

బులియన్ మార్కెట్

విజయవాడ, నవంబర్ 16—

వెండి 1 కిలోగ్రాము	565.00
10 గ్రాములు	5.70

కొబ్బరికాయలు [1000]

విజయవాడలో	700.00
పాలకొల్లులో	660.00
అమలాపురంలో	640.00

(ధాన్యం కొత్తవి)

అక్కుంట్లు 100 కి. గ్రా.	—
వెంబర్లు	—

బియ్యం

అక్కుంట్లు (కొత్తవి) 100 కి. గ్రా	98.00
వెంబర్లు (కొత్తవి)	120.00

అపరాలు

కందులు	120.00
మినుములు (కొత్తవి)	130.00
పెసలు (కొత్తవి)	106.00
శనగలు (దేశవాళి)	106.00
వేడుశనగకాయ	126.08
వేడుశనగ పప్పు	—
వేడుశనగ నూనె	425.00

హైదరాబాద్ ధరవరలు

(ధరలు 100 కె. జి. లకు)

హైదరాబాద్ నవంబర్ 16—శ్రీ కె. అయ్యప్పదాస్ రామ్ అండ్‌కో వారి పద్దనేటి ధరవరలు ఈ కింద ఇవ్వబడ్డాయి. ఫోన్: నెం. 43080.

తెల్లజొన్నలు	88.00	92.00
దప్పిజొన్నలు	40.00	42.00
పచ్చజొన్నలు	50.00	54.00
పసుపు	340.00	345.00
కందులు	220.00	230.00
	—	—
దిన్న కందులు		
ఎర్ర కందులు (దిన్నవి)	100.00	110.00
పెసలు	90.00	106.00
మినుములు	102.00	106.00
శనగలు	100.00	115.00
ఉలవలు	37.00	38.00
బెల్లం	80.00	100.00
పప్పులు	40.00	42.00
నైదులు	41.00	42.00
మొక్కజొన్నలు	46.00	48.00
మిరపకాయలు	470.00	520.00
ధనియాలు	200.00	245.00
ఎల్లిగడ్డలు	145.00	150.00
ఉల్లిగడ్డలు	28.00	34.00
గోధుమలు	115.00	116.00
ఎర్రగోధుమలు	—	—
జీలకర్రలు	146.00	148.00
నువ్వులు	190.00	230.00
ఇలాతిపలుకులు	220.00	240.00
ఆముదాలు	145.00	147.00
పెద్ద కందిపప్పు	280.00	280.00
చిన్న కందిపప్పు	182.00	188.00
పెసరపప్పు	155.00	172.00
మినపపప్పు	140.00	148.00
శనగపప్పు	116.00	118.00
పిరికిశనగపప్పు	118.00	120.00
రవియాడ	230.00	210.00
ఇలాతికాయ	112.00	116.00

కాకినాడలో 350 గాలన్ల కాపుసారాజప్తు : ఇద్దరి అరెస్టు

కాకినాడ, నవంబరు 16—అబ్కారీశాఖ సూపరింటెండెంటు శ్రీ కె. ఎస్. రాజేశ్వరరావు ఈ నెల 11 వ తేదీన ఇక్కడి పక్క నారాయణపురంలో జరిపిన దాడిలో 350 గాలన్ల కాపుసారాయిని పట్టుకున్నారు. ఇద్దరిని అరెస్టుచేశారు. సూపరింటెండెంటు అబ్కారీశాఖ అసిస్టెంట్ సూపరింటెండెంటు శ్రీ హరిప్రసాద్ లాల్, ఎగ్జిక్యూటివ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ పి. చిన్నారెడ్డి, సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ ఎం. మహీద్ కోడ్వాటుతో ఈ దాడి జరిపారు.

అయిదు నెలల్లోపు కూడిన ప్రిలిమ్స్ పోస్టు మెంటరీ ప్రకటనపరం కంటక్టానుంచి సకలం లో 16 వ తేదీన పంపాలు చేయబడినవి.



టివియస్ రిట్రెడింగ్
మీ టైరులకు సరికొత్త కళ
సరికొత్త మనుగడ
ఇస్తుంది

టివియస్ రిట్రెడులు బాగా అందంగా వుంటాయి—కాని రిట్రెడింగులో మేము తీసుకొనే శ్రద్ధ జాగ్రత్త దానిని అందగించేయటానికే కాదు, విశిష్టతమైన పనితనముతో అదనపు మైలేజీనిచ్చి లాభదాయకంగా వుంటుంది.

మీరు మాకు ఇచ్చే ప్రతీ టైరుకు ట్రెడ్‌ను వరుసలుచేసే ఇసుక రేణువులు ఇతర బాహ్య పదార్థాలు లేకుండా జాగ్రత్తగా రెండుసార్లు పరీక్ష చేయబడుతుంది. టివియస్ సంస్థలో మంచి అర్హతలను పొందిన సాంకేతిక నైపుణ్యులు అత్యాధునికమైన మెషినులమీద పనిచేస్తారు. ఇది మీకు తెలుసా? బాగా మన్నటానికి టివియస్ క్యామెల్ బ్యాక్‌ను తమంతట తాము స్వంతంగా తయారుచేసుకుంటారు.

టివియస్ రిట్రెడులు ఇతరవాటికంటే మీరు చెల్లించే ప్రతీ ఒక్క రూపాయికి అధికంగా మైలేజీనిస్తాయి.

భారతదేశంలో పెద్ద రిట్రెడ్ వ్యాపారస్థులు.

సుందరమ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్

బెంగళూరు-కోయంబత్తూరు-మదురై-మదరాసు-మధుక్కోట్టై-సేలం-శికింద్రాబాద్-తిరువళ్ళూరు-విజయవాడ

TVS మీరు మమ్మల్ని విశ్వసించినందుకు

చేనేత వస్త్రాల అమ్మకాలపై రిబేట్ చెల్లింపు

కొనసాగించాలని చేనేత బోర్డు సిఫార్సు

తిరువనంతపురం నవంబరు 16— చేనేత వస్త్రాల అమ్మకాలపై ఇప్పుడు ఇస్తున్న రిబేట్ ను కొనసాగించాలని అఖిలభారత చేనేత పరిశ్రమల బోర్డు మొన్న ఇక్కడ జరిగిన బోర్డు 32వ సమావేశంలో ప్రభుత్వానికి సిఫార్సు చేసింది. అంతకు ముందు కేరళ ముఖ్యమంత్రి శ్రీ అచ్యుతమేనన్ బోర్డు సమావేశాన్ని ప్రారంభిస్తూ లక్షలాది గ్రామీణులకు ఉపాధి కల్పిస్తున్న చేనేత పరిశ్రమల అభివృద్ధికి తోడ్పడవలసిన అవసరం ఎంతైనా వున్నదన్నాడు.

కేంద్ర సహకార బ్యాంకులతోపాటు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎక్కువగా కూడా చేనేత పరిశ్రమల అభివృద్ధికి ఇతోధికంగా తోడ్పడాలని సమావేశం సిఫార్సు చేసింది.

జేమగాలతో పరమగ్రాంను చేరాదన్న అభిప్రాయాన్ని సమావేశం వ్యక్తం చేసింది

రైలు రవాణాలు స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్ ద్వారా సరఫరాపైన ధరలకు నియంత్రణ అని భావించింది. సమావేశంలో కేరళ పరిశ్రమల మంత్రి శ్రీ ఎస్. ఇ. జకరియా, స్పెషల్ కమిషనర్, బోర్డు చైర్మన్ శ్రీ ఎం ఎ. రంగస్వామి ప్రసంగించారు.

కార్మిక స్నానంలో వ్యక్తి మరణం

రేపల్లె నవంబరు 16— మొన్న కార్తీక పుణ్య ఏకాదశి పోటెత్తారు నాడు పెనుమూడి పుణ్య నదిలో యాత్రికులు కృష్ణా దిగి కార్తీకస్నానం స్నానం చేశారు.

అందులో ధూపం సుబ్బారావు (60) అనే వ్యక్తి నీటిలో మునిగి మరణించాడు. ప్రమాదవశాత్తు కృష్ణా పుండలం రంజీట్రోఫీ మ్యాచ్ తమిళనాడు జట్టు కేరళ జట్టును ఇన్నింగ్స్ 130 పరు

క్రీడాభిరామం

ఇరాన్ తాజ్ క్లబ్ జట్టుకు డి. సి. ఎమ్. ట్రోఫీ

ఫైనల్ మ్యాచ్‌లో ఆంధ్రప్రదేశ్ పోలీసు జట్టుపై 3-1 గోల్స్ తేడాతో విజయం

న్యూఢిల్లీ, నవంబర్ 16—

ఇరాన్‌కు చెందిన తాజ్ క్లబ్ జట్టు ఆంధ్రప్రదేశ్ పోలీస్ జట్టును ఓడించి డి. సి. ఎం. ఫుట్‌బాల్ ట్రోఫీని గెలుచుకున్నది.

నిన్న ఇక్కడ జరిగిన ఫైనల్ మ్యాచిలో ఇరాన్ జట్టు మూడు గోల్స్ చేయగా, ఆంధ్ర పోలీస్ జట్టు ఒక గోలు మాత్రమే చేయగలిగింది.

ఆట సగం అయిన తరువాత రెండు నిమిషాలకు గోల్ చేసి పోలీసు జట్టులో మెయిన్ తమ జట్టుకు ఆధిక్యం సంపాదించారు.

తాజ్ క్లబ్బు జట్టులోని హోరిల్ ఆట 34 వ నిమిషంలో చేసిన గోల్ తో స్కోరును సమం చేశాడు.

ఆట ఆఖరు 15 నిమిషాలలో జరిగిన తీవ్ర పోరాటంలో తాజ్ క్లబ్బు జట్టు ఆంధ్ర పోలీస్ జట్టు లక్ష్యాన్ని ఎమ్మువేసి విజయం సాధించింది.

కేరళపై తమిళనాడు విజయం

తెల్లిచెరి, నవంబర్ 16 — దక్షిణ మండలం రంజీట్రోఫీ మ్యాచిలో తమిళనాడు జట్టు కేరళ జట్టును ఇన్నింగ్స్ 130 పరుగుల తేడాతో ఓడించి ఎనిమిది పాయింట్లు సాధించింది.

కేరళ మొదటి ఇన్నింగ్స్ స్కోరు 92 పరుగులకు సమానంగా 380 పరుగులు చేసి డిక్లేర్ చేసిన తమిళనాడు జట్టు కేరళ జట్టును రెండవ ఇన్నింగ్స్‌లో 144 పరుగులకే ఆలౌట్ చేసింది.

తమిళనాడు జట్టులో వి కుమార్ అయిదు వికెట్లు, వెంకట రాఘవన్ మూడు వికెట్లు తీసుకున్నారు.

కేరళ జట్టులో ఓపెనింగ్ బ్యాట్స్‌మన్ మురి గోపాలకృష్ణన్ 42 పరుగులు చేశారు

స్కోరు వివరాలు :

కేరళ మొదటి ఇన్నింగ్స్ 92, తమిళనాడు మొదటి ఇన్నింగ్స్ ఎనిమిది వికెట్లకు 380 కేరళ రెండవ ఇన్నింగ్స్ 144.

హరియానాపై ఢిల్లీ గెలుపు

న్యూఢిల్లీ, నవంబర్ 16 — ఉత్తర మండలం రంజీట్రోఫీ మ్యాచిలో ఢిల్లీ జట్టు హరియానా జట్టును 74 పరుగుల తేడాతో ఓడించాడు.

స్కోరు వివరాలు : ఢిల్లీ 286, ఎనిమిది వికెట్లకు 115. హరియానా 174. 158.

నిరంజన్ మెహతా సెంచరీ

బొంబాయి: నవంబర్ 16— గుజరాత్‌తో రంజీట్రోఫీ మ్యాచి ఆడుతున్న బొంబాయి జట్టు అత్యధిక పాయింట్లు సంపాదించే అవకాశం కోల్పోయాడు. బొంబాయి బౌలర్స్ గుజరాత్ జట్టును మలభంగా అవుట్ చేయలేకపోయారు.

నిరంజన్ మెహతా అవుట్ కాకుండా చేసిన 124 పరుగులతో గుజరాత్ జట్టు పటిష్టంగా నిలిచింది.

రెండవరోజు ఆట ముగిసే సమయానికి గుజరాత్ జట్టు అయిదు వికెట్ల నష్టానికి 226 పరుగులు చేసింది.

గోపాలపట్నంలో 300 పూరిపాకలు పరశురామప్రీతి

విశాఖపట్టణం నవంబరు 16— విశాఖపట్టణానికి సమీపంగావున్న గోపాలపట్నం గ్రామంలో 300 పూరిపాకలు పరశురామప్రీతి అయ్యాయి.

గత బుధవారంనాడు జరిగిన ఘోర అగ్నిప్రమాదం వలన 400 కుటుంబాలవారు నిరాశ్రయులయారు.

ఇందువలన రెండు లక్షల రూపాయల ఆస్తి నష్టమైనట్లు తెలుస్తున్నది. ప్రాణహాని జరగలేదు.

జాతీయ భారత మహిళా సమాఖ్య అధ్యక్షురాలు శ్రీమతి అరుణా ఆసఫ్‌అలీ దేశంలో స్త్రీ జాత్యుద్యమం ఎట్లు అవసరం వహిస్తున్నదు వివరించారు

కృతజ్ఞత

మా 'ఒకే కుటుంబం' చిత్రం

విజయవాడ లవుట్ డోర్ షూటింగు విజయవంతంగా జరగడానికి మాతో అన్నివిధాల సహకరించిన అరిస్టులకు టెక్నీషియనులకు, విజయవాడ పౌరులకు, పురప్రముఖులకు, పోలీసు సిబ్బందికి, పి.డబ్ల్యు.డి. డిపార్టుమెంటు వారికి, దేవాదాయ ధర్మదాయ శాఖ వారికి, శ్రీ దురాశలేశ్వరస్వామి దేవస్థాన సిబ్బందికి మా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాము.

—వి ఆర్ట్ థియేటర్స్
మద్రాసు-24

ఆశ్చర్య మేమీ లేదు!
ఎందు వల్లనంటే, పెద్ద చిన్న అనే తారతమ్యం లేకుండా తమ ఖాతాదారులందరికీ సవిస్తరమైన బ్యాంకింగ్ సేవా సౌకర్యాలను స్టేట్ బ్యాంక్ లభింపజేస్తుంది. స్టేట్ బ్యాంక్‌లో ఖాతా ఉంటే, మీ బ్యాంకింగ్ అవసరాలన్నీ ఒకేచోట మీకు లభ్యమౌతాయి. నగరాలలో, పట్టణాలలో మరియు గ్రామాలలో స్టేట్ బ్యాంక్ అనేక కార్యాలయాలను కలిగియుండటంవల్ల, వాటిలో ఒకటి మీకు సౌలభ్యమైనచోట తప్పక ఉండిఉంటుంది.

స్టేట్ బ్యాంక్—మిక్కిలి చిన్న వారికి కూడా సేవజేసే మిక్కిలి పెద్ద బ్యాంక్

AIYARS-S. 155 TL

కిర్లోస్కర్ ఎంజిను
ఒకదానిని
బ్యాంక్ లోన్ సహాయముతో
తీసుకోండి



కొద్దిపాటి డబ్బును చెల్లించండి మిగిలినదానిని బ్యాంకువారు అప్పుగా తీరుస్తారు.

మీ దగ్గర్లోని కిర్లోస్కర్ వారి ఉత్పత్తుల వ్యాపారి ఈ విషయంలో మీకు మంచి చెడ్డలు చెప్పి సహాయపడును.

Kirloskar

ఉత్తమమైన డీసెల్ ఎంజిన్ల ఉత్పత్తిదారులు
కిర్లోస్కర్ ఆయిల్ ఎంజిన్స్ లిమిటెడ్
కిర్కీ, పూనా-3 (ఇండియా)

Registered User—Kirloskar Oil Engines Ltd., Poona-3

Karthikeya Vaidyasalai,
PALNI P.O. (Tamil Nadu)

Printed and Published by K.L.N. Prasad at Andhra Printers Ltd. Vijayawada
Editor : Narla Venkateswara Rao.